అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :208 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 02 - ఫబ్రవరి - 2026

# ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్- 22శాతం పెరిగిన డిఫెన్స్ బడ్జెట్



## రక్షణ రంగానికి భారీగా బడ్జెట్ కేటాయించిన నిర్మలమ్మ

## గతేడాదితో పోలిస్తే ఈ సారి ఎక్కువ మొత్తం కేటాయింపు

ఢిల్లి : భారత్‌కు ఓ వైపు పాక్, మరో వైపు చైనా, బంగ్లాదేశ్ నుంచి పెరుగుతున్న భద్రత సవాళ్ల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో రక్షణ బడ్జెట్‌ను పెంచింది. ఆపరేషన్ సిందూర్‌తో అత్యాధునిక యుద్ధతంత్రం అవసరాలను గుర్తించిన భారత్ అందుకు తగ్గట్లు కేటాయింపులను చేసింది. గతేడాది రక్షణ రంగానికి రూ. 6.81లక్షల కోట్లు కేటాయించగా, ఈసారి రూ. 7.85 లక్షల కోట్లు కేటాయించింది. ముఖ్యంగా రక్షణ దళాల ఆధునికీకరణకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేసి దాదాపు 22 శాతం కేటాయింపులను పెంచింది.

రక్షణ రంగానికి పెద్దపీట

రక్షణ రంగానికి కేటాయించిన మొత్తం మూలధన వ్యయాన్ని మిగతా..2లో

# 12వ బడ్జెట్‌లోనూ తెలంగాణకు గుండు సున్నానే..



## వరుసగా 12వ ఏడాది కేంద్రంలోని బీజేపీ సర్కారు తెలంగాణకు గుండు సున్నానే దక్కిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో మండిపడ్డారు.

హైదరాబాద్: వరుసగా 12వ ఏడాది కేంద్రంలోని బీజేపీ సర్కారు తెలంగాణకు గుండు సున్నానే దక్కిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఆదివారం కేంద్ర బడ్జెట్ పై ఎక్స్ వేదిక స్పందించారు. పన్నెండేళ్లుగా తెలంగాణను మోసం చేయడం బీజేపీకి అలవాటుగా మారిందన్నారు. కో-ఆపరేటివ్ ఫెడరలిజం అంటూ ప్రధాని మోడీ నిత్యం చెబుతుంటారు కానీ ఆచరణలో మాత్రం పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విభజన హామీలు సహా మిగతా..2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు - 4 గంటలుగా

# కేసీఆర్ ను ప్రశ్నిస్తున్న సిట్



- ★ నందినగర్‌లోని కేసీఆర్ నివాసంలో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ
- ★ పలు డాక్యుమెంట్లతో కేసీఆర్ ఇంట్లోకి వెళ్లిన సిట్ అధికారులు
- ★ కేసీఆర్ నివాసం వద్ద భారీగా మోహరించిన పోలీసులు

హైదరాబాద్: పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను నందినగర్‌లోని ఆయన నివాసంలో సిట్(స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) అధికారులు 4 గంటలుగా విచారణ చేస్తున్నారు. కేసీఆర్ విచారణను ఆడియో, వీడియో రూపంలో ఐదుగురు ఉన్నతాధికారుల సిట్ బృందం రికార్డింగ్ చేస్తోంది. మిగతా..2లో

# బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- ▶▶ యూనియన్ బడ్జెట్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు.
- ▶▶ రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని పలు మార్లు కేంద్రాన్ని కోరినా కేటాయింపులు చేయలేదని విమర్శించారు.
- ▶▶ ఫార్మా రంగంలోనూ బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యత దక్కలేదన్నారు.
- ▶▶ ఎలక్ట్రానిక్స్ రంగానికి రూ. 47 కోట్లు ఇస్తున్నామని బడ్జెట్‌లో పేర్కొన్నారు.



హైదరాబాద్: : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు చేయకపోవడం దారుణం అని, కేంద్రం తీరు చాలా నిరాశపరిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ ప్రజాభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని పలు మార్లు కేంద్రాన్ని కోరినా కేటాయింపులు చేయలేదని విమర్శించారు. ఎలక్ట్రానిక్స్ రంగానికి రూ. 47 కోట్లు ఇస్తున్నామని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కానీ ఎలక్ట్రానిక్స్ అంటే హైదరాబాద్.. అయినా నగరాన్ని విస్మరించారని దుయ్యబట్టారు. హైదరాబాద్ నగరం ఫార్మా రంగారానికి ప్రసిద్ధి అని కోవిడ్ సమయంలో కీలక ఔషధాలను ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ ఎగుమతి చేసిందని గుర్తు చేశారు. ఫార్మా రంగంలోనూ బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యత దక్కలేదన్నారు. క్రీడారంగంలోనూ తెలంగాణకు అన్యాయమే జరిగిందని క్రీడా రంగంపైనా తెలంగాణ చాలా ఫోకస్ పెట్టి క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించామన్నారు. ఆరెంజ్ ఎకానమీలో హైదరాబాద్ సెంట్రిక్, దాన్ని కూడా ముంబైకి తరలించారని విమర్శించారు.

మిగతా..2లో

## ఏబీఎన్‌పై దాడిని ఖండించిన

# కేంద్రమంత్రులు



2లో..

- బీఆర్ఎస్ భవన్ దగ్గరకు కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు.
- ఈ దాడిని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 1 : బీఆర్ఎస్ భవన్ దగ్గరకు కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై ఇవాళ(ఆదివారం)

## దేశ సంక్షోభంపై మోదీ సర్కార్

# గుడ్డిగా వ్యవహరిస్తోంది‘



2

- ★ కేంద్ర బడ్జెట్ పై రాహుల్ గాంధీ విమర్శలు
- ★ కేంద్ర బడ్జెట్-2026పై కాంగ్రెస్ అగ్రనేతల విమర్శలు- వాస్తవ సంక్షోభాలను విస్మరించారని రాహుల్ మండిపాటు
- ★ యువతకు ఉద్యోగాలు లేవు, పొదుపు ఆవిరైపోతోంది- అసమానతలు బ్రిటిష్ కాలం నాటికంటే దారుణం

## బడ్జెట్ లో పర్యావరణ

# పరిరక్షణకు ప్రాధాన్యం

- ❖ సేవారంగం విస్తరణతోనే వికసిత్ భారత్ సాధ్యం
- ❖ అరుదైన ఖనిజాలు వెలికితీతకు ప్రాధాన్యత ఇచ్చాం
- ❖ దిగుమతులకు ఉపయోగపడేలా 3 కెమికల్ పార్కులు తెస్తున్నాం
- ❖ మీడియాతో మాట్లాడిన నిర్మలా సీతారామన్

ఢిల్లి : కేంద్ర బడ్జెట్ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత వేగం ఇవ్వడమే తమ ప్రధాన లక్ష్యమని కేంద్ర ఆర్థిక మంత్రి



2లో..

నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. బడ్జెట్ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, దీర్ఘకాలిక అభివృద్ధికి నిర్మాణాత్మక సంస్కరణలు, టెక్నాలజీ వినియోగం, నగరాల అభివృద్ధి, స్వదేశీ తయారీకి ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. “ఆర్థిక వృద్ధి నిలకడగా కొనసాగాలంటే పటిష్ఠమైన ఎకోసిస్టమ్ అవసరం. అందుకోసం నిర్మాణాత్మక సంస్కరణలు ఇప్పటికే ప్రారంభించాం.

## బడ్జెట్‌లో ఆత్మనిర్భర్

# భారత్‌కు కేటాయింపులు

- ❖ వికసిత్ భారత్ కు రోడ్‌మ్యాప్‌గా కేంద్ర బడ్జెట్
- ❖ త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది

ఢిల్లి : కేంద్ర బడ్జెట్ భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్‌గా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. 2047 మిషన్ లక్ష్యాల మేరకు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టామన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ 140 కోట్ల ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిందని అన్నారు. సంస్కరణలను బలోపేతం చేయటంతోపాటు వికసిత్ భారత్ నిర్మాణానికి రోడ్‌మ్యాప్‌గా పనిచేస్తుందని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు చేసినట్లు తెలిపారు. త్వరలో భారత్ మూడో అతిపెద్ద



ఆర్థికవ్యవస్థగా అవతరించనుందని, చరిత్రాత్మక బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. “చరిత్రాత్మక బడ్జెట్ ప్రవేశపెట్టాం. బడ్జెట్‌లో ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు చేశాం. కేంద్ర బడ్జెట్ ద్రవ్యలోటును నియంత్రిస్తుంది. మిగతా..2లో

## మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై

# టీడీపీ కార్యకర్తల దాడి



2

- ★ విజయవాడ ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం
- ★ నివాసానికి నిప్పు పెట్టి, ఫ్లెక్సీలను తగులబెట్టిన ఆందోళనకారులు
- ★ చంద్రబాబు, లోకేశ్‌పై వ్యాఖ్యలకు నిరసనగా ఈ ఘటన
- ★ భారీగా మోహరించిన పోలీసులు, పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం

## ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఒక వరం...

# ఇది ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్

- హైస్పీడ్ రైల్ కారిడార్లు, డేటా సెంటర్ల ఏర్పాటు రాష్ట్రానికి మేలు చేస్తుందని వెల్లడి
- టెక్నాలజీ, పరిశ్రమలు, పర్యాటక రంగాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత లభించిందన్న సీఎం
- రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు కేంద్ర బడ్జెట్ సహకరించేలా ఉందని హర్షం
- 2047 నాటి వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని ప్రశంస

అమరావతి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ‘ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్‘ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. కుప్పంలో ఆయన కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ, ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, అభివృద్ధి ప్రణాళికలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ‘ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ విధానానికి ఈ బడ్జెట్ మరింత ఊతమిస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈల బలోపేతానికి తాము ఇస్తున్న ప్రాధాన్యతకు అనుగుణంగా కేంద్రం 75 శాతం క్రెడిట్ గ్యారెంటీ ఇవ్వడం, రాష్ట్రం తరఫున మరో 20 శాతం అందిస్తుండటంతో ఈ రంగానికి భరోసా



లభిస్తుందని తెలిపారు. మహిళలు, రైతులు, యువత సాధికారత సాధించేలా

# సత్యమే గెలిచింది..

# నిజాయతీ నిలిచింది

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఎం చంద్రబాబుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధం లేదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.

## దీనిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి, టీడీపీ సీనియర్ నేత అచ్చెన్నాయుడు స్పందించారు.



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఎం చంద్రబాబు నాయుడుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ కేసులో సీఎం చంద్రబాబుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధం లేదని ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ కేసులో చంద్రబాబుకు ఈడీ క్లీన్‌చిట్ ఇవ్వడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. ఆయన నిష్కళంకమైన రాజకీయ ప్రస్థానానికి దక్కిన గొప్ప విజయమిదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ‘సత్యం, న్యాయం మీద నిలబడే నాయకుడు చంద్రబాబు అని ఈ తీర్పుతో మరోసారి రుజువైంది. స్కిల్ కేసులో ఆయనకు ఎలాంటి సంబంధంలేదని ఈడీ స్పష్టం చేయడం మా అందరికీ గర్వకారణం. గత ప్రభుత్వం ఎన్ని కక్షపూరిత కుట్రలు చేసినా.. చట్టానికి గౌరవమిచ్చి ధైర్యంగా నిలిచిన నాయకత్వం ఆయనది. విజయవాడ ఏసీబీ కోర్టులో కేసు విత్‌డ్రా కావడం తప్పుడు ఆరోపణలు మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

# సత్యమే గెలిచింది.. నిజాయతీ నిలిచింది

చేసిన వారికి చెంపపెట్టు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, యువతకు ఉపాధి కల్పించాలని ఆయన తెచ్చిన స్కిల్ డెవలప్‌మెంట్ ఆలోచనను జగన్ అండ్ కో రాజకీయం చేశారు. అటు ఏపీ సీఐడీ, ఇటు ఈడీ రెండూ ఆయన పాత్రలేదని తేల్చడం చంద్రబాబు పరిపాలనా దక్షతకు నిదర్శనం.

## మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై టీడీపీ కార్యకర్తల దాడి

అమరావతి : విజయవాడ సమీపంలోని కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ నివాసాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముట్టడించాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా భయానక వాతావరణం ఏర్పడింది. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌పై జోగి రమేశ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ టీడీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకున్నారు. తొలుత ఇంటిపై రాళ్లతో దాడి చేసి, ఆ తర్వాత ఇంటికి నిప్పుపెట్టారు. ఇంటి చుట్టూ ఉన్న వైసీపీ ఫ్లెక్సీలను కూడా దగ్ధం చేశారు. దాడి సమయంలో జోగి రమేశ్ ఇంట్లో లేరు. ఈ ఘటనలో ఇంటి మొదట అంతస్తులో మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుండగా, పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని శాంతింపజేసేందుకు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ దాడిలో ఎవరికీ గాయాలు కాలేదని, అయితే ఇంటికి మాత్రం తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# ఏబీఎన్‌పై దాడిని ఖండించిన కేంద్రమంత్రులు

బీఆర్ఎస్ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు కేంద్రమంత్రులు వేర్వేరుగా ఓ ప్రకటన విడుదల చేశారు.

### దాడి మంచి సంప్రదాయం కాదు: కిషన్‌రెడ్డి

మీడియా ప్రతినిధిపై దాడి మంచి సంప్రదాయం కాదని తెలిపారు. దాడి చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందరూ దీన్ని ఖండించాలని కోరారు. బాధ్యతగల రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గతంలో మీరు పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నారని.. ఇది మంచి సంస్కృతి కాదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ గుండాల తీరు బాధకరం: బండి సంజయ్

తెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ సిబ్బందిపై టీఆరెస్ కార్యాకర్తల దాడి అమానుషమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై బీఆర్ఎస్ గుండాల తీరు బాధకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది కీలక పాత్ర అని ఉద్ఘాటించారు. ప్రజల కోసం పనిచేసే నాలుగవ స్తంభంపై బీఆర్ఎస్ దాడులు చేస్తామంటే చూస్తూ ఉరుకోమని బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు.

### బీఆర్ఎస్ గుండాల తీరు బాధకరం: మంత్రి తుమ్మల

తెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ కార్యాకర్తల దాడి అమానుషమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ గుండాల తీరు బాధకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల కోసం పనిచేసే నాలుగవ స్తంభంపై బీఆర్ఎస్ దాడులు చేస్తాం అంటే చూస్తూ ఉరుకోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

# బడ్జెట్'లో తెలంగాణకు అన్యాయం

### ప్రజలు అంతా గమనిస్తున్నారు:

సెమీ కండక్టర్ల పరిశ్రమలకు తెలంగాణ ఎంతో అనుకూలంగా ఉందని తెలంగాణకు ఈ పరిశ్ర ఒక్కటైనా కేటాయించాలని మోడీని ఎన్నో సార్లు అడిగామన్నారు. ఎన్ని సార్లు అడిగినా సెమీ కండక్టర్ల పరిశ్రమ విషయంలో తెలంగాణకు అన్యాయం చేశారన్నారు. పేరు మార్చి ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఈ అన్యాయాన్ని పార్లమెంట్ లోప్రశ్నించాలని నిర్ణయించామన్నారు. కాంగ్రెస్ ఎంపీలు ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి మరోసారి విజ్ఞప్తి చేస్తారు. ద్రవ్యలోటు పరిమితిని 4 శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశామన్నారు. ద్రవ్యలోటు పరిమితిని కేంద్రం 4.3 శాతానికి పెంచుకున్నదని.. రాష్ట్రాలకు మాత్రం ఆ అవకాశం ఇవ్వలేదన్నారు. పార్టీలకు అతీతంగా కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. ఎకానమీ పెరగడానికి అవసరమయ్యేవి ఇవ్వలేదని విమర్శించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు - 4 గంటలుగా

# కేసీఆర్ ను ప్రశ్నిస్తున్న సిట్

కేసీఆర్‌ను ఫోన్ ట్యాపింగ్ అంశంలో సిట్ అధికారులు పలు ప్రశ్నలు అడుగుతున్నారు. ఈ విచారణ రెండో అంతస్థులోని ఓ గదిలో జరుగుతోంది. అంతకు ముందు పలు డాక్యుమెంట్లు, పరికరాలతో సిట్ అధికారులు కేసీఆర్ నివాసంలోకి వెళ్లారు. సిట్ విచారణ నేపథ్యంలో హైదరాబాద్‌లోని నందినగర్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.ఎవరూ ఇంట్లోకి వెళ్లకుండా ఆంక్షలు : పోలీసులు నందినగర్ లోని సున్నితమైన ప్రదేశాల్లో ఎక్కడికక్కడ బారికేడ్లు పెట్టారు. కేసీఆర్ నివాసం లోపలికి కుటుంబసభ్యులు, సిట్ అధికారులను మాత్రమే అనుమతించారు. బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు, అనుచరులు ఎవరూ ఇంట్లోకి రాకుండా ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా కేసీఆర్ నందినగర్ నివాసం వద్ద పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. మరోవైపు కేసీఆర్ నందినగర్ కు రాకముందు నుంచే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు అక్కడి నివాసంలోనే ఉన్నారు. బీఆర్ఎస్వీ నాయకుల ఆందోళనతో హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ ముందు ఉద్రిక్తత వాతావరణం తలెత్తింది. నల్ల జెండాలతో మినిస్టర్ క్వార్టర్స్‌ను ముట్టడించారు. మంత్రుల నివాస ప్రాంగణం లోపలికి బీఆర్ఎస్వీ నేతలు చొచ్చుకెళ్లారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, తుంగ బాలులను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. సచివాలయం ముందు నిరసన : కేసీఆర్‌ను సిట్ ప్రశ్నించడాన్ని ఖండిస్తూ పలువురు బీఆర్ఎస్ నేతలు సచివాలయం ముందు నిరసనకు దిగారు. సెక్రటేరియట్ ముందు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.దుర్వినియోగం చేశారు : దేశ భద్రత కోసం, ఉగ్రవాద నిర్మూలన కోసం ఫోన్ ట్యాపింగ్ ఉంటే బీఆర్ఎస్ నేతలు మాత్రం దానిని దుర్వినియోగం చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. వ్యక్తిగత పనుల కోసం, రాజకీయ కక్షలకు ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకున్నారని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసాన్ని బీఆర్ఎస్ నేతలు ముట్టడిస్తారనే సమాచారంతో అక్కడ భద్రత పెంచి పోలీసులను మోహరించారు. సీఎం, మంత్రుల నివాసాలను బీఆర్ఎస్ నేతలు ముట్టడిస్తారనే అనుమానంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

# 12వ బడ్జెట్‌లోనూ తెలంగాణకు గుండు సున్నానే..

తెలంగాణ ప్రాజెక్టులకు రావాల్సిన నిధులన్నింటినీ పెండింగ్‌లో పెట్టారని విచారం వ్యక్తం చేశారు. స్థిరత్వం, క్రమశిక్షణ, వృద్ధి అంటూ నినాదాలు చెప్పే బీజేపీ పెద్దలు ఎందుకు తెలంగాణ విషయంలో వివక్ష చూపుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు.

ఇజ్రాయెల్ నుంచి ట్యాపింగ్ పరికరాలు తెచ్చారా? కేసీఆర్ విచారణపై మంత్రి వాకిటి కీలక వ్యాఖ్యలు

### 8 మంది ఎంపీలను ఇస్తే..

తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి మాత్రం గుండుసున్నా ఇచ్చారని మండిపడ్డారు. రాష్ట్రానికి నిధులు రావాల్సిన దానికి బదులు పెండింగ్ ఫైల్స్ వస్తున్నాయన్నారు. 34 వేల 367 కోట్ల తో చేపట్టాల్సిన రీజినల్ రింగ్ రోడ్, హైవేలు, రేడియల్ రోడ్లకు నిధులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్రో ఫేజ్ 2 విస్తరణకు ఇవ్వాల్సిన 50 శాతం నిధులు ఇవ్వలేదన్నారు. కొత్త రైల్వే లైన్స్ కు క్లియరెన్స్ లు ఇవ్వకపోగా, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీని అటకెక్కించారని మండిపడ్డారు. తెలంగాణకు దక్కాల్సిన ఐఐఎం, 16 నవోదయ విద్యాలయాలు, 9 కేంద్రీయ విద్యాలయాలను ఇవ్వడం లేదన్నారు. విభజన చట్టం హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా పారిశ్రామిక ప్రోత్సహకాలు ఏమీ ఇవ్వలేదన్నారు. ఇలా చెప్పుకుంటే పోతే తెలంగాణకు బీజేపీ చేసిన అన్యాయాల జాబితా చాంతాడంతా ఉందన్నారు. ప్రధాని మోడీ చెప్పే కో ఆపరేటివ్ ఫెడరలిజం అంటే తెలంగాణ ప్రయోజనాలను కాలరాయమటేనా అని ప్రశ్నించారు.

# వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే కల్తీ నెయ్యి సరఫరా

పరమ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా జరుగుతోందని వైఎస్సార్సీపీ హయాంలోనే నిర్ధారణైనప్పటికీ సంబంధిత సరఫరాదారులపై ఏ విధమైన క్రిమినల్ చర్యలు తీసుకోకపోవడమే కాక ఆ సంస్థలనే యథాతథంగా కొనసాగించారని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ తేల్చింది. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, వైష్ణవి డెయిరీ, భోలేబాబా డెయిరీలు సరఫరా చేస్తున్న నెయ్యిలో వెజిటబుల్ నూనెలు కలిసి ఉన్నాయని, ఇది కల్తీ నెయ్యేనని స్పష్టం చేశారు. ప్రతిష్ఠాత్మక సీఎఫ్‌టీఆర్ఐ (సెంట్రల్ ఫుడ్ టెక్నోలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్), మైసూర్ 2022 ఆగస్టు 3వ తేదీన టీటీడీ కి దీనిపై సమగ్ర నివేదికను ఇచ్చినప్పటికీ దాన్ని తొక్కిపెట్టేసి ఏ ఒక్క సరఫరాదారు పైనా చర్యలు తీసుకోలేదని స్పష్టం చేసింది. అంతేకాకుండా కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్నారని పరీక్షల్లో తేలిన తర్వాత సైతం భోలేబాబా డెయిరీకి కిలో రూ.329 చొప్పున 1.07 లక్షల కిలోలు సరఫరా చేసేందుకు 2022 ఆగస్టు 29న సరఫరా ఆర్డరు ఇచ్చారని పేర్కొంది. దాని ప్రకారం 2022 అక్టోబరు 28 వరకూ భోలేబాబా డెయిరీ తిరుమలకు నెయ్యి సరఫరా చేసిందని వెల్లడించింది. చర్యలు తీసుకోకుండా సరఫరా కొనసాగింపు: ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, వైష్ణవి డెయిరీలు 2024 వరకూ సరఫరాదారులుగా కొనసాగాయని సిట్ వివరించింది.

# ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఒక వరం... ఇది ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట

మొదటి పేజి తరువాయి

ఈ బడ్జెట్ ఉందని, ఇది 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత్ భారత్'గా, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. ఆర్థిక మంత్రి సమతుల్య బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, దేశానికి సరైన దిశానిర్దేశం చేసేలా ఉందని కొనియాడారు.

### రవాణా, టెక్నాలజీ రంగాలకు పెద్దపీట

ఈ బడ్జెట్‌లో ప్రకటించిన మూడు కీలకమైన హైస్పీడ్ రైల్ కారిడార్లు (హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, బెంగళూరు-చెన్నై) ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా అమరావతి, తిరుపతి, పలమనేరు, చిత్తూరు వంటి కీలక ప్రాంతాలు అనుసంధానమవుతాయని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో ఉన్న 'రేర్ ఎర్త్ కారిడార్' ద్వారా విలువైన ఖనిజాలను వెలికితీసి, క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి మార్గం సుగమం అవుతుందన్నారు. ఐఎస్ఎం 2.0 కింద సెమీకండక్టర్ల కోసం రూ.40 వేల కోట్లు, టెక్స్‌టైల్ రంగానికి ప్రోత్సాహకాలు ఇవ్వడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి



దోహదపడతాయని పేర్కొన్నారు. డేటా సెంటర్లకు 2047 వరకు పన్ను మినహాయింపులు ఇవ్వడం ఒక చారిత్రక నిర్ణయమని చంద్రబాబు అన్నారు. దీనివల్ల భారత్ గ్లోబల్ డేటా హబ్‌గా మారుతుందని, ఇప్పటికే విశాఖకు గూగుల్ వంటి సంస్థలు వస్తున్నాయని గుర్తుచేశారు. ఈ డేటా సెంటర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధికి ఊతమిచ్చి, భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో బిల్ గేట్స్ కూడా అమరావతిలో పర్యటించనున్నారని, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి నెక్స్ట్ జెన్ టెక్నాలజీలకు ఏపీ చిరునామాగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

### పర్యాటకం, వ్యవసాయ రంగాలకు ఊతం

కేంద్ర బడ్జెట్‌లో అరకు ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశాన్ని చేర్చడం హర్షణీయమని సీఎం అన్నారు. దీంతోపాటు పులికాట్ సరస్సు అభివృద్ధికి నిధులు కేటాయించడం వల్ల ఫ్లెమింగో వంటి అరుదైన పక్షుల సంరక్షణకు, పర్యాటక వృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈస్ట్ కోస్ట్ కారిడార్, అంతర్గత జలరవాణాకు నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్రంలోని వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం లాజిస్టిక్స్ పరంగా గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కొబ్బరి, జీడి, కోకో, చందనం వంటి ఉద్యాన పంటలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా రాయలసీమను ప్రపంచంలోనే అత్యుత్తమ హార్టికల్చర్ క్లస్టర్‌గా తీర్చిదిద్దుతామని, 'పూర్వోదయ' పథకం నిధులు ఇందుకు దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు ఈ ఏడాది గేమ్ ఛేంజర్‌గా మారుతుందని, ఇది బయోసైన్స్‌లో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతుందని చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య వారసత్వంగా వచ్చిన సమస్యలను పరిష్కరించుకుంటూ, కేంద్ర బడ్జెట్ అందించిన అవకాశాలను అందిపుచ్చుకుని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# బడ్జెట్‌లో ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు

మొదటి పేజి తరువాయి

మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో మరింత ఊతమిచ్చాం. లోకల్ నుంచి గ్లోబల్ స్థాయికి భారత్ ఎదిగింది. యువశక్తిని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ ఉంది. యువతకు గేమింగ్, టూరిజం, క్రీడా సౌకర్యాలు కల్పించాం. వికసిత్ భారత్ ప్రయాణం వేగవంతానికి బడ్జెట్ తోడ్పాటును అందిస్తుంది. సంస్కరణలకు బడ్జెట్ నూతన ఉత్తేజాన్ని ఇస్తుంది. భారత్‌ను డేటా సెంటర్‌గా మార్చేందుకు ట్యాక్స్ హాలిడే ఉపయోగపడుతుంది. ఇది భారత్‌ను డేటా సెంటర్ హబ్‌గా మారుస్తుంది. ఉద్యోగాల కల్పనకు కేంద్ర బడ్జెట్ మరింత దోహదం చేస్తుంది."

### నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

ఇది సంస్కరణల ప్రయాణాన్ని బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మూలధన వ్యయానికి, వృద్ధికి మధ్య సమతూకం పాటించారని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కొనియాడారు. ప్రభుత్వ సంస్కరణల అజెండాను రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌గా అభివర్ణించిన ప్రధాని మోదీ, ఆ ఎక్స్‌ప్రెస్‌కు బడ్జెట్ కొత్త శక్తిని అందించిందని పేర్కొన్నారు. ఈ సంస్కరణలు యువతకు అద్భుతమైన అవకాశాలు కల్పిస్తాయని చెప్పారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మాత్రమే ఉండిపోవాలని భారతీయులు అనుకోవడం లేదని, సాధ్యమైనంత వేగంగా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పద్దు మహిళా సాధికారతకు నిదర్శనంగా ఉందని, వరుసగా తొమ్మిదిసార్లు దీనిని లోక్‌సభలో ప్రవేశపెట్టి నిర్మలాసీతారామన్ రికార్డు సృష్టించారని ప్రధాని మోదీ ప్రశంసించారు. 'మౌలిక సదుపాయలను బలోపేతం చేసేందుకు ఈ బడ్జెట్ లో అనేక చర్యలు తీసుకున్నాం. ప్రత్యేక సరకు రవాణా కారిడార్, దేశవ్యాప్తంగా జలమార్గాల విస్తరణ, హై-స్పీడ్ రైలు కారిడార్, టైర్-2, టైర్-3 నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి, నగరాలకు బలమైన ఆర్థిక పునాదిని అందించేందుకు మున్సిపల్ బాండ్లకు ప్రోత్సాహం. ఈ చర్యలన్నీ వికసిత భారత్ వేగాన్ని మరింత పెంచుతాయి. ఈ బడ్జెట్ 2047 వికసిత్ భారత్‌కు బలమైన ఆధారం. భారత్ ఏ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌పై సవారీ చేస్తుందో దానికి ఈ బడ్జెట్‌తో కొత్త శక్తి, వేగం లభించనున్నాయి. చారిత్రక సంస్కరణలు ఆంక్షాలతో నిండిన దేశీయ సాహసిక్, నైపుణ్యం కలిగిన యువతకు ఆకాశమే హద్దుగా అవకాశాలు కల్పిస్తాయి. ఏ దేశానికైనా గొప్ప బలం వారి పౌరులే. ఈ మధ్య కాలంలో మా పౌరుల సామర్థ్యాలను పెంచేందుకు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నాం. అంతర్జాతీయంగా భారత్ పాత్రను ఈ బడ్జెట్ బలోపేతం చేస్తుంది. కేంద్ర బడ్జెట్ నారీశక్తిని ప్రతిబింబిస్తుంది. బడ్జెట్‌లో ఈశాన్య ప్రాంతాల పర్యాటకంపై దృష్టి పెట్టాం."



నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

వ్యవసాయ రంగానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ప్రధాని మోదీ వెల్లడించారు. ముఖ్యంగా డెయిరీ రంగం, ఫిషరీస్ కు అధిక ప్రాధాన్యం కల్పించామని చెప్పారు. వీటితో పాటు కొబ్బరి, ఎర్రచందనం రైతుల కోసం అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇంకా ఈ బడ్జెట్‌లో టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యంగా ఈశాన్య ప్రాంతాల పర్యాటకంపై దృష్టి పెట్టామని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా, వ్యక్తిగత దూషణలకు దిగినా చివరికి గెలిచేది సత్యమే అని సీఎం చంద్రబాబు నిరూపించారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ఆయన నాయకత్వంలో మేమంతా ముందడుగు వేస్తాం' అని చెప్పారు.

# బడ్జెట్ లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం- సేవారంగం విస్తరణతోనే వికసిత్ భారత్ సాధ్యం

మొదటి పేజి తరువాయి

అవి నిరంతరం కొనసాగుతాయి. ఉత్పాదకత పెరగాలి, ఉపాధి అవకాశాలు విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది" అని ఆమె చెప్పారు. 21వ శతాబ్దం పూర్తిగా టెక్నాలజీ ఆధారితమైందని, ఆ టెక్నాలజీ ప్రయోజనాలు సామాన్యుడికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ప్రతి నగరానికి ఏటా సుమారు రూ.1,000 కోట్ల మద్దతు

నగరాల అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు నగరాలే ఇంజిన్లను, ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాలు, ఆలయ పట్టణాల్లో మౌలిక వసతులు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో సిటీ ఎకనామిక్ రీజియన్స్ ఆధారంగా నగరాల అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. ప్రతి ప్రాంతానికి ఐదేళ్లలో రూ.5,000 కోట్ల కేటాయింపు చేయనున్నట్లు వెల్లడించారు. "ప్రతి నగరానికి సంవత్సరానికి సుమారు రూ.1,000 కోట్ల మద్దతు అందిస్తాం. రెండో, మూడో శ్రేణి నగరాలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది" అని వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ రంగాలపై కూడా ప్రభుత్వం భారీ దృష్టి సారించింది. సెమీకండక్టర్ మిషన్ ద్వారా దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెంపు, సాంకేతిక స్వావలంబన సాధన లక్ష్యమని చెప్పారు. ఎలక్ట్రానిక్ కంపోనెంట్ తయారీ కోసం రూ.40,000 కోట్ల



ప్రత్యేక పథకం తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా దిగుమతులపై ఆధారపడకుండానే దేశీయ తయారీ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అరుదైన ఖనిజాల (రేర్ ఎర్త్) అవసరాలను దేశంలోనే తీర్చుకునేందుకు ప్రత్యేక కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఒడిశా, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో కారిడార్లు అభివృద్ధి చేస్తామని చెప్పారు. "ఈ ఖనిజాల అన్వేషణ, ప్రాసెసింగ్ ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గిస్తాం. మ్యాగ్నెట్లు, ఇతర కీలక పరికరాల తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తాం" అని వివరించారు.

### సేవారంగ విస్తరణే దేశాభివృద్ధికి కీలకం

పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశామని మంత్రి స్పష్టం చేశారు. బయోఫార్మా రంగంలో పరిశోధనలకు ఊతమిస్తూ, ఆరోగ్య రంగంలో కొత్త అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. దేశవ్యాప్తంగా 21 జలమార్గాల అభివృద్ధి చేపట్టడంతో పాటు, ఆధునిక అగ్నిమాపక పరికరాలు, దేశీయ తయారీ టన్నెల్ బోరింగ్ యంత్రాలకు మద్దతు ఇస్తామని తెలిపారు. దిగుమతులకు తోడ్పడేలా మూడు కొత్త కెమికల్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఎంఎస్ఎంఈలకు రూ.10,000 కోట్ల ప్రత్యేక నిధి కేటాయించి చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఆర్థిక బలాన్నిస్తామని చెప్పారు. ఖాదీ, చేనేత ఉత్పత్తులకు ప్రోత్సాహం, యువతకు నైపుణ్య శిక్షణ, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల పెంపు ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు. సేవారంగ విస్తరణే దేశాభివృద్ధికి కీలకమని ఆమె అభిప్రాయపడ్డారు. బడ్జెట్ అంచనాల ప్రకారం 2026-27లో నాన్-డెబ్ రిసీట్స్ రూ.36.5 లక్షల కోట్లు, మొత్తం వ్యయం రూ.53.5 లక్షల కోట్లుగా ఉండనుంది. కేంద్రానికి నికర పన్ను ఆదాయం రూ.28.7 లక్షల కోట్లు అంచనా వేశారు. స్థూల మార్కెట్ అప్పులు రూ.17.2 లక్షల కోట్లు, నికర అప్పులు రూ.11.7 లక్షల కోట్లు ఉంటాయని తెలిపారు. ఆర్థిక లోటు జీడీపీలో 4.3 శాతంగా ఉండనుందని అంచనా వేయగా, అప్పు- జీడీపీ నిష్పత్తి 55.6 శాతానికి తగ్గుతుందని పేర్కొన్నారు. మొత్తంగా బడ్జెట్ టెక్నాలజీ, స్వదేశీ తయారీ, నగరాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఉపాధి సృష్టి వంటి అంశాలకు సమగ్ర ప్రాధాన్యం ఇచ్చిందని, దీని ద్వారా దేశం వికసిత్ భారత్ దిశగా వేగంగా ముందుకెళ్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్- 22శాతం పెరిగిన డిఫెన్స్ బడ్జెట్

మొదటి పేజి తరువాయి

రూ.2,19,306 కోట్లుగా నిర్మలా సీతారామన్ నిర్ణయించారు. రెవెన్యూ వ్యయాన్ని రూ.5,53,668 కోట్లుగా ఉంచారు. ఇందులో రక్షణ రంగానికి చెందిన ఉద్యోగుల పింఛన్ల కోసం రూ.1,71,338 కోట్లు కేటాయించారు. మూలధన వ్యయం కింద విమానాలు, ఏరో ఇంజిన్ల కోసం రూ.63,733 కోట్లు, నౌకాదళం కోసం రూ.25,023 కోట్లు కేటాయించారు. శిక్షణ, ఇతర విమానాల తయారీకి అవసరమైన విడిభాగాలు, భాగాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మినహాయించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. రక్షణ రంగంలోని విమానాల విడిభాగాల తయారీకి దిగుమతి చేసుకునే ముడి పదార్థాలపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. లోక్‌సభలో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. నిర్మలమ్మ తీసుకున్న ఈ రెండు నిర్ణయాలు డిఫెన్స్ ఏరోస్పేస్ పరిశ్రమకు మరింత ఊతమిస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా రక్షణ దళాల ఆధునికీకరణకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. 21.84 శాతం కేటాయింపులను పెంచారు. గతేడాది కేవలం 1.8లక్షల కోట్లనే కేటాయించగా, ఈసారి దానిని రూ. 2.19 లక్షల కోట్లకు పెంచారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదంపై నిత్యం పోరాడే రాష్ట్రీయ రైఫిల్స్‌కు కూడా నిధులను కేటాయించారు. గత మూడేళ్లతో పోలిస్తే అత్యధికంగా రూ.255 కోట్లు ఇచ్చారు. గతేడాది రూ.222 కోట్లు మాత్రమే కేటాయించారు. రక్షణ రంగంలో రహస్యమైనవిగా భావించే స్పెషల్ ప్రాజెక్టులకు కూడా రూ.1989.12 కోట్లను ఇచ్చారు.

భారీగా కేటాయింపులు

ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం నేవీ, ఎయిర్‌ఫోర్స్ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి, స్వదేశీ ఆయుధాల తయారీని వేగవంతం చేయడానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో రక్షణ రంగానికి భారీగా బడ్జెట్‌ను కేటాయించింది. 2025-2026 ఆర్థిక సంవత్సరం కన్నా రూ.లక్ష కోట్లకు పైగా అదనపు మొత్తాన్ని రక్షణ రంగానికి ఇచ్చింది. అంటే గతేడాది కన్నా ఈ ఏడాది రక్షణ రంగానికి 15 శాతం నిధులను అదనంగా కేటాయించింది.

### గతేడాదితో పోలిస్తే

2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కార్ రక్షణ రంగానికి రూ.6,81,210 కోట్లు కేటాయించింది. మూలధన వ్యయాన్ని రూ.1,80,000 కోట్లుగా నిర్ణయించింది. సవరించిన అంచనాల దశలో అది రూ.1,86,454 కోట్లకు పెరిగింది. అయితే ఈ ఏడాది రక్షణ బడ్జెట్‌ను ఏకంగా రూ.7.84 లక్షల కోట్లుకు పెంచింది. దేశ త్రివిధ దళాలను ప్రపంచంలోనే అత్యంత ఆధునికంగా, స్వదేశీ ఆయుధాలతో సన్నద్ధం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది. అందుకే ఈ ఏడాది బడ్జెట్‌లో సైనిక ఆధునికీకరణ కోసం రూ. 2.19 లక్షల కోట్లను కేటాయించారు. కాగా, గతేడాది రఫేల్ యుద్ధ విమానాలు, జలాంతర్గాములు, మానవరహిత వైమానిక వాహనాల కోసం రక్షణ శాఖ ఒప్పందాలు చేసుకుంది. ఈ క్రమంలో తాజా బడ్డెట్ కేటాయింపులు రక్షణ శాఖకు మరింత ఊతమివ్వనున్నాయి.

రక్షణ మంత్రి ఏమన్నారంటే?

మరోవైపు, బడ్జెట్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. భద్రత, అభివృద్ధి, ఆత్మనిర్భర్‌ను బ్యాలెన్స్ చేస్తూ ఈ బడ్జెట్‌ను సిద్ధం చేశారని తెలిపారు. బడ్జెట్‌లో అత్యంత ముఖ్యమైన అంశం మూడు సాయుధ దళాల ఆధునీకరణ అని వెల్లడించారు. "రక్షణ రంగానికి రూ.7.85 లక్షల కోట్లు కేటాయించినందుకు భారత ప్రధాని మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మక విజయం తర్వాత వచ్చిన ఈ బడ్జెట్, దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలనే మా సంకల్పాన్ని మరింత బలోపేతం చేసింది. సాయుధ దళాల మొత్తం మూలధన వ్యయం కోసం రూ. 2.19 లక్షల కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇచ్చాం. ఈ బడ్జెట్ భద్రత, అభివృద్ధి, స్వావలంబన మధ్య సమతుల్యతను బలపరుస్తుంది" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. మరోవైపు, త్రివిద దళాలకు కేటాయించిన నిధులపై రక్షణ శాఖ సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కేటాయింపులు త్రివిధ దళాలను ఆధునీకరించడానికి, బలోపేతం చేయడానికి దేశ నిబద్ధతను పునరుద్ఘాటిస్తాయని థేల్స్ ఇండియా కార్యకలాపాల ఉపాధ్యక్షుడు అంకుర్ కనగ్లేకర్ అన్నారు. అలాగే శిక్షణ, ఇతర విమానాల తయారీకి అవసరమైన విడిభాగాలు, భాగాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మినహాయించడం, రక్షణ రంగంలోని విమానాల విడిభాగాల తయారీకి దిగుమతి చేసుకునే ముడి పదార్థాలపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని రద్దు చేయడం వంటి నిర్ణయాలు డిఫెన్స్ ఏరోస్పేస్ పరిశ్రమకు ఊతమిస్తాయన్నారు.

# దేశ సంక్షోభంపై మోదీ సర్కార్ గుడ్డిగా వ్యవహరిస్తోంది'- కేంద్ర బడ్జెట్ పై రాహుల్ గాంధీ విమర్శలు

ఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌పై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. "ఇదొక గుడ్డి బడ్జెట్. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ సంక్షోభాలు దీనికి కనిపించడం లేదు" అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. మోదీ ప్రభుత్వానికి ఆలోచనలు అడుగంటాయని, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సవాళ్లకు ఇందులో ఒక్కటంటే ఒక్క పరిష్కారం కూడా లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు.

రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా బడ్జెట్ పై స్పందించారు. దేశంలోని దయనీయ పరిస్థితులను వివరిస్తూ ఆరు కీలక అంశాలను ప్రస్తావించారు. "దేశంలోని యువతకు ఉద్యోగాలు లేవు, తయారీ రంగం కుప్పకూలుతోంది. పెట్టుబడిదారులు భయపడి తమ నిధులను వెనక్కి తీసుకుంటున్నారు. సామాన్యుడి ఇంట్లో పొదుపు ఆవిరైపోతోంది. దేశానికి అన్నం పెట్టే రైతన్న తీవ్ర ఆవేదనలో ఉన్నాడు. ప్రపంచవ్యాప్తంగా రాబోయే ఆర్థిక ముప్పులను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించింది. దేశం తప్పుడు మార్గంలో వెళ్తున్నప్పుడు, బడ్జెట్ ద్వారా దాన్ని సరిదిద్దాలి. కానీ ఈ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది. వాస్తవాలను చూడటానికి ఇష్టపడటం లేదు. సంక్షోభంలో ఉన్న ప్రజలను ఆదుకునే చర్యలు ఇందులో శూన్యం" అని రాహుల్ విమర్శించారు.

ఐడియాలు అయిపోయాయి: ఖర్గే

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా మోదీ ప్రభుత్వంపై సెటైర్లు వేస్తూనే, లోతైన విశ్లేషణ చేశారు. "మోదీ ప్రభుత్వానికి కొత్త ఆలోచనలు రావడం లేదు. 'మిషన్ మోడ్' అని గొప్పలు చెప్పుకునే వారు ఇప్పుడు 'ఛాలెంజ్ రూట్' లోకి వెళ్లిపోయారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ ఎక్కడా ఆగడం లేదు. రాజకీయ చిత్తశుద్ధి లేదు. కనీసం విధానపరమైన లోపాలను దాచుకోవడానికి కొత్త స్లోగన్లు కూడా ఈ బడ్జెట్‌లో లేకపోవడం విడ్డూరం" అని అన్నారు. దేశంలో పెరిగిపోతున్న అసమానతలపై ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. "దేశంలో అసమానతలు బ్రిటిష్ పరిపాలన కాలం నాటి కంటే దారుణంగా పెరిగిపోయాయి. అయినా సరే ఈ బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు, పేదలకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. వారి గురించి కనీసం ప్రస్తావన కూడా లేదు" అని అన్నారు.

తయారీ రంగం డీలా, మేక్ ఇన్ ఇండియా ఏది?

ఆర్థిక వ్యవస్థ ఇంజిన్‌గా భావించే తయారీ రంగంపై ఖర్గే ప్రశ్నల వర్షం కురిపించారు. "తయారీ రంగం పునరుద్ధరణకు

## మాసాయిపేట మండల కేంద్రంలో సీఎం కప్ మండల్ లెవెల్ బహుమతులు అందజేత






**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ మండల్ లెవెల్ పోటీలు ముగిశాయి. పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలలో మండలంలోని అన్ని గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు వాలీబాల్ ,ఖో ఖో ,కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వాలీబాల్ లో మొదటి స్థానం రామంతపురం తండా ,రెండవ స్థానం మాసాయిపేట, కబడ్డీలో మొదటి స్థానం కొప్పులపల్లి, రెండవ స్థానం రామంతపూర్ గ్రామం ఖో ఖో లో మొదటి స్థానం ,రామంతపూర్ తాండ రెండవ స్థానం మాసాయిపేట జట్లు నిలిచాయి .ఈ క్రీడలు ఎంపీడీవో విగ్నేశ్వర్ ఆధ్వర్యంలో జరిగాయి క్రీడాకారులకు భోజన వసతి కూడా కల్పించారు. విజేతలకు బహుమతులకు ప్రధానం కార్యక్రమంలో ఎంపీడీవో విగ్నేశ్వర్, తాహసిల్దార్ జ్ఞాన జ్యోతి, సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ పసుల వెంకటేష్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ఉదండపురం నరసింహులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి గ్రామ సర్పంచు లు వార్డు సభ్యులు పెరుమాండ్ల రమేష్ అన్ని గ్రామాలకు క్రీడాకారులు మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇష్టానుసారంగా రాత్రిపూట మట్టి దందా





**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో శనివారం రాత్రి 10 గంటల సమయంలో రిజిస్టర్ కానీ ట్రాక్టర్లతో జోరుగా మట్టి దందా సాగుతుంది. వారానికి రెండు మూడుసార్లు గ్రామంలో జెసిబి ట్రాక్టర్లు మాట్లాడుకుని ఇష్టానుసారంగా రాత్రిపూట ఎర్రమట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. వార్డు మెంబరుగా గెలిచి నెలరోజుల వ్యవధిలోనే దందా మొదలుపెట్టడం జరిగింది. పులిగుట్ట తండా ఆరో వార్డ్ మెంబర్ కేతావత్ రవి ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా రిజిస్టర్ కాని ట్రాక్టర్ తో మట్టి తరలించారు. రెండు ట్రిప్పులు గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే వారికి రోడ్డుపై అడ్డంగా వేసి వెళ్లిపోయారు. రాత్రిపూట ఎందుకు మట్టి తరలిస్తున్నారని అడగ పొంతన లేని సమాధానం చెబుతున్నారు. గ్రామ సర్పంచ్ అంశీ మనోహర్ అడగగా మాకు తెలియకుండా రెండు మూడు రోజులకు ఒకసారి రాత్రి 11 నుంచి ఉదయం 3 గంటల వరకు ఇలాగే నడుస్తుందని అధికారులు స్పందించి వీరిపై చర్య తీసుకోవాలని వారు కోరారు.

## రాజకీయ కక్షతోనే కేసీఆర్‌కు నోటీసులు..

### బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు..



**అక్షర విజేత: జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి( ఫిబ్రవరి, 1) :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీచేయడం రాజకీయ కక్షే అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మొగుళ్ల పల్లి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా. నల్ల బ్యాడ్జీలను ధరించి బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదించారు. ఈ సందర్భంగా జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కోడారి రమేష్ యాదవ్, మాట్లాడుతూ.. నోటీసుల పేరుతో ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక నోటీసుల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతున్నదని దుయ్యబట్టారు. ఆధారాలు లేని ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. రేవంత్ దుర్మార్గపు పాలనకు ప్రజలే అడ్డుకట్ట వేస్తారన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అమలుచేయలేకనే డ్రామాలకి తెరలేపిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమములో సర్పంచులు నరహరి వెంకట్ రెడ్డి, అరెల్లి రమేష్, నైనా కంటి ప్రభాకర్ రెడ్డి, మరియు మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి 50,000 వేల రూపాయలు ఆర్థిక సాయం

### 2000-2001 సంవత్సరానికి చెందిన బ్యాచ్



**అక్షర విజేత రేవల్లి, వనపర్తి ప్రతినిధి :** మండల కేంద్రం ఈదమ్మ గడ్డ కాలనీకి చెందిన పదవ తరగతి 2000- 2001 బ్యాచ్ పసుపుల ఈశ్వరయ్య, డిసెంబర్30, 2025 అకాల మరణం చెందారు. కుటుంబానికి పెద్ద దిక్కు చనిపోవడంతో తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబానికి పదవ తరగతి క్లాస్మెంటు కుటుంబానికి అండగా ఉంటామని చెప్పి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు. భవిష్యత్తులో కూడా ఏమన్నా అవసరం ఉన్నా కూడా అడగండి అందరం కలిసి సహాయం చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఇందులో సహకరించిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి క్లాస్మేట్లు నరేష్,కృష్ణయ్య, శంకర్, చంద్రశేఖర్,బావన్న, మతిన్,తిరుపతయ్య,పూల చంద్రశేఖర్,మద్దిలేటి,చిన్న రాములు,జితేందర్ పాల్గొన్నారు.

## బస్తీ ప్రచారానికి భారీ స్పందన







### 22 వ వార్డులో,6 వ వార్డులల్లో మార్నింగ్ వాక్ ఇంటింటి ప్రచారం చేపట్టిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

### అశేషంగా తరలివచ్చిన జనవాహిని

### మంగళ హారతులతో డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగత సుమాంజలులు పలికిన స్థానికులు

**అక్షర విజేత రేవల్లి, వనపర్తి ప్రతినిధి :** పుర ఎన్నికలను పురస్కరించుకుని ఆదివారం వనపర్తి పట్టణంలోని 22 వ వార్డు, 6 వ వార్డుల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మార్నింగ్ వర్క్ చేపట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి తమ వార్డు కు వచ్చిన ఎమ్మెల్యేకు ఆయా వార్డులలోని మహిళలు, పెద్దలు యువకులు డప్పు వాయిద్యాలతో, మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించి 22 వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న చీర్ల సత్యం ని, 6 వ వార్డు లోనూ హస్తం గుర్తుపై తమ విలువైన ఓటును వేసి అఖండ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో వనపర్తి పట్టణం పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ఆలయంలో పట్టణంలోని ప్రతి వార్డు అభివృద్ధి చెందుతుందని పట్టణంలో ఇప్పటికే 100 కోట్ల పనులు చేపట్టి ప్రతి గల్లీలో సిసి రోడ్ల నిర్మాణం మురుగు కాలువల నిర్మాణం చేపట్టేమన్నారు. ప్రతి వార్డులో కమ్యూనిటీ హాల్స్ ప్రత్యేక వీధి దీపాలు ఏర్పాటు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, సన్న బియ్యం ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సులు మహిళలకు చిత్త ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సమైక్య భవనాల నిర్మాణం, మహిళల ఆర్థిక సోవాలమ్మ కోసం క్యాంటీన్లో ఏర్పాటు, కుట్టు మిషన్ల పంపిణీ, మహిళను గౌరవించుకునే విధంగా ఇందిరమ్మ చీరల పంపిణీ లాంటి అనేక సంక్షేమ పథకాలను చేపట్టి నిరుపేదలకు ఇందిరమ్మ రాజ్యం వెన్ను దన్నుగా నిలుస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్దలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు- 2026 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్దం





### బిఆర్ఎస్ ఏదుల మండల నాయకులు

**అక్షర విజేత:ఏదుల :** మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి సిట్ నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచి ఇబ్బందులకు గురిచేయాడనికి నిరసన గా ఏదుల మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు దొడ్ల రాములు, అబ్దుల్ మహమూద్, కృపాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, బిచ్చి రెడ్డి, జమ్మి శేషయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్నా అరాచక పాలనను ఎద్దేవా చేశారు. గతంలో కెసిఆర్ చేసిన పనులు పెండింగ్లో పెట్టి కమిషన్ వచ్చే పనుల పై దాశ ఉంది. అందులో భాగంమే ఏదుల రిజర్వాయర్ నుండి డిండి ఎత్తిపోతల కోసం అన్యాయంగా నీళ్లు తీసుకుపోతున్నారు. రైతులకు యాసంగి పంటలకు యూరియా ఇవ్వకుండా రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రైతు బంద్, కల్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు 2500 వృద్ధులు 4000పింఛన్ ఎగ్గొట్టి ఈ ప్రభుత్వం గాలికి వదిలేసింది. ఏదుల రిజర్వాయర్ 100% పూర్తి అయిన కూడా నీళ్లు నింపకుండా మళ్ళీ కొత్తగా గొల్లపల్లి – చీర్కపల్లి రిజర్వాయర్ కట్టాలని 1352 ఎకరాల రైతుల సాగుభూములను నాశనం చేయాలని చూస్తున్నారు. గొల్లపల్లి – రిజర్వాయర్ వనపర్తి కి వరప్రధాయిని అని అంటున్న వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి ఏదుల రిజర్వాయర్ నింపి నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్న కూడా దానిని గాలికి వదిలేసి గొల్లపల్లి రిజర్వాయర్ కట్టి ఎవరిని ఉద్దరించాలని నీ గుత్తేదారి కోసమా లేకపోతే నీ గురువులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోసమా ప్రజలకు చెప్పాలని ఎద్దేవా చేశారు. కెసిఆర్ పై ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మరు అని అన్నారు. తదనంతరం దిష్టిబొమ్మను దగ్దం చేశారు ఈ కార్యక్రమంలో జెట్టి కృష్ణ,సళేశ్వరం, ప్రేమ్ కుమార్, దండు అశోక్, స్వామి, మధు, బుక్క రాకేష్,దండు వెంకట్ స్వామి, రవి, గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## రైతన్నా ఎందుకీ అరువు.. ఎక్కడికి నీ పరుగు?





భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశం అనే నినాదం వినడానికి బాగున్నా, వాస్తవ పరిస్థితులు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. విత్తనాలనే అక్షరాలతో పుడమి తల్లి ఒడిలో స్వేదాన్ని చిందించి, మనకు అన్నం పెట్టే రైతు.. చివరకు కన్నీళ్లే మిగిలి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. గత 15 ఏళ్లలో దేశవ్యాప్తంగా 3,19,598 మంది రైతులు, కూలీలు ఆత్మహత్యలకు పాల్పడటం పరిస్థితి ఎలా ఉందో తెలుపుతుంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు 90 వేల మంది తనువు చాలించడం సాగు సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో అద్దం పడుతోంది.

**సంక్షోభానికి మూలాలు:**

పెరుగుతున్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు మరియు కూలీల ఖర్చులు రైతుకు పెను భారంగా మారాయి. పెట్టుబడి కోసం బ్యాంకుల చుట్టూ తిరిగినా సకాలంలో రుణాలు అందక, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తోంది. అధిక దిగుబడి కోసం భూమిని రసాయనాలతో విషతుల్యం చేయడం వల్ల నేల నిస్సారమై, పంటల్లో రోగనిరోధక శక్తి తగ్గి పెట్టుబడి రెట్టింపవుతోంది. చివరకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేక, చేసిన అప్పు తీర్చలేక రైతు తన 'పరువు' కోసం 'అరువు' భారంతో ప్రాణాలు వదులుతున్నాడు.

**ప్రభుత్వాల బాధ్యత :**

రైతు ఆత్మహత్యలను నివారించడంలో ప్రభుత్వాల పాత్ర అత్యంత కీలకం. కేవలం ఎన్నికల సమయంలో ఇచ్చే రుణమాఫీలు రైతు సమస్యకు శాశ్వత పరిష్కారం కావు. మద్దతు ధర కాదు.. లాభసాటి ధర: పంటలకు కనీస మద్దతు ధర కల్పించడమే కాకుండా, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు సాగు వ్యయంపై అదనపు లాభం కలిపి ధర నిర్ణయించేలా చట్టబద్ధమైన గ్యారెంటీ ఇవ్వాలి.. సకాలంలో సంస్థాగత రుణాలు: సాగు కాలం ప్రారంభానికి ముందే ప్రతి రైతుకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందేలా చూడాలి. తద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అరికట్టవచ్చు. సాంకేతికత – అవగాహన: ప్రతి గ్రామంలో భూసార పరీక్షా కేంద్రాలను బలోపేతం చేయాలి. ఏ నేలలో ఏ పంట వేయాలో రైతుకు శాస్త్రీయంగా వివరించే యంత్రాంగం ఉండాలి. మార్కెటింగ్ వ్యవస్థ: దళారీల ప్రమేయం లేకుండా రైతు తన పంటను నేరుగా అమ్ముకునేలా కోల్డ్ స్టోరేజీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేయాలి.. ప్రకృతి వైపరీత్యాల పరిహారం: పంట నష్టపోయినప్పుడు ఇన్సూరెన్స్ కంపెనీల నిబంధనల సాకులు చెప్పకుండా, క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా రైతుకు తక్షణ ఆర్థిక సాయం అందించాలి.

**రైతు బాట – పరిష్కార దిశగా..**

రైతులు కూడా సాంప్రదాయ సాగుతో పాటు ఆధునిక, లాభసాటి పద్ధతులను అవలంబించాలి.

సహజ వ్యవసాయం: పెట్టుబడిని తగ్గించే జీవామృతం, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచి నేల తల్లిని రక్షించుకోవాలి.

సమగ్ర వ్యవసాయం: కేవలం పంటలపైనే కాకుండా పాడి, కోళ్ళు, జీవాల పెంపకం వంటి అనుబంధ రంగాలను ఎంచుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. అంతర పంటలు: ఒకే రకమైన పంట కాకుండా, అంతర పంటల సాగు ద్వారా రిస్క్ తగ్గించుకోవచ్చు. రైతు అభివృద్ధే దేశాభివృద్ధికి అసలైన చిరునామా. ప్రభుత్వాలు, వ్యవసాయ వ్యవస్థలు, రైతు సంఘాలు సమన్వయంతో పనిచేసి రైతుకు భరోసా కల్పించాలి. అప్పు కోసం పరుగు తీయకుండా,ఆత్మహత్యలకు పాల్పడకుండా రైతు ఆనందంగా సేద్యం చేసే రోజు రావాలి. అది జరిగినప్పుడే రైతే రాజు అనే నినాదానికి నిజమైన సార్థకత చేకూరుతుంది..

జి. అజయ్ కుమార్

## కెసిఆర్ ను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు





### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచి రెడ్డి కిషన్ రెడ్డి.

### రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నేతలు.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** కెసిఆర్ కు మద్దతుగా ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ పార్టీ నాయకులు దగ్నం చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నేతలు, పోలీసులకు బిఆర్ఎస్ నేతలకు మధ్య తోపులాట జరిగింది. సాగర్ రహదారిపై పెద్ద ఎత్తున నిలిచిన వాహనాలు నిలిచి పోవడంతో బిఆర్ఎస్ నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి ఇబ్రహీంపట్నం పోలీసులు తరలించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో 14 సంవత్సరాలు పోరాటం, కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టిఆర్ఎస్ పార్టీ ని రెండు పర్యాయాలు గెలిపించి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు రాష్ట్రానికి సేవ చేసినటువంటి వ్యక్తిపై నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో గాని, బయట గాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సంబంధం లేని ఫోన్ టాపింగ్ కేసులో కెసిఆర్ పై బురద జల్లడం జరుగుతుందన్నారు. ఇలాంటి చర్యలు పద్ధతి కాదని కెసిఆర్ ను 60 కిలోమీటర్లు నుండి వచ్చి నంది నగర్ లో హాజరుకావాలని పోలీసులు ఆదేశించడం పద్ధతి కాదన్నారు. రానున్న రోజులలో ఈ ప్రభుత్వం తొందరలోనే కూలిపోతుందని కెసిఆర్ ని ఇబ్బంది పెడితే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయని కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయమని తెలిసి నాటకాలు ఆడుతున్న ప్రభుత్వం. కెసిఆర్ ను ఇబ్బంది పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని కెసిఆర్ కి ఏమి జరిగినా ఊరుకునేది లేదు అని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సమితి అధ్యక్షులు సత్తి వెంకట రమణారెడ్డి, ఎంపీపీ కృషిప్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, నాయకులు జెర్కొని రాజు, మదుపు వేణుగోపాలరావు, కర్నాటి రమేష్ గౌడ్, మదుపు శివసాయి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముగిసిన దశాబ్ద కాలపు నిరీక్షణ- అభివృద్ధి బాటలో నూతన పాలకవర్గం







**అక్షర విజేత ముదిగొండ :** గత పదేళ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న వనం వారి కృష్ణాపురం గ్రామం, నూతన సర్పంచ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రగతి పథంలో దూసుకుపోతోంది. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వెనుకబడిన గ్రామాన్ని గాడిలో పెట్టేందుకు ప్రస్తుత పాలకవర్గం సంకల్పంతో అడుగులు వేస్తోంది.

**పాఠశాలలో తీరిన దాహార్తి:**

గత కొన్నేళ్లుగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను నూతన సర్పంచ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. భగీరథ ప్రయత్నంలా విక్రమార్కుడి పట్టుదలతో కృషి చేసి, పాఠశాల ఆవరణలో బోర్ వేయించారు. చిన్నారుల దాహార్తిని తీర్చిన సర్పంచ్ చొరవపై గ్రామస్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**జనంలోకి పాలన – 'గడప గడపకు మన సర్పంచ్':**

అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల మూలాలను తెలుసుకునేందుకు "గడప గడపకు మన సర్పంచ్" కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి అక్కడి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటూ, సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

**సహకరిస్తున్న ప్రకృతి, ప్రజలు:**

"గ్రామం అభివృద్ధి చెందాలనే సంకల్పం ఉంటే ప్రకృతి కూడా సహకరిస్తుంది" అనడానికి నిదర్శనంగా, పాలకవర్గ పనితీరును చూసి గ్రామస్థులు సైతం తమ వంతు తోడ్పాటును అందిస్తున్నారు. సమిష్టి కృషితో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు ధీమా వ్యక్తం చేశారు. దశాబ్ద కాలపు వెనుకబాటుతనానికి ముగింపు. ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సమస్య పరిష్కారం. క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన మరియు పరిష్కారం.

# తుర్కపల్లి మండలంలో పులి దారుణ దాడి: దూడ చంపి సగబాగం తిన్నట్టు



**అక్షర విజేత:** తుర్కపల్లి మండలం గంధమల్ల, చెక్కలగూడెం ప్రాంతంలో రైతు చెక్కల నర్సింహుల పొర్కలో పెద్ద పులి అత్యంత భయంకరంగా దాడి చేసి, ఒక దూడను దారుణంగా చంపి సగబాగం తినేసింది. గ్రామ ప్రజలు భయం, అసహనంతో హడలెత్తిపోతున్నారు. పులి సంచరించే ప్రాంతాల్లో బావుల దగ్గర పశువులు, మూగజీవులు కట్టకూడదని హెచ్చరిక. అటవీశాఖ అధికారులు 15 రోజులుగా కట్టడి చర్యలు ప్రారంభించినప్పటికీ, ఇంకా పులి పట్టుకోలేదు. "ఎన్ని జీవాలు ప్రాణాలు కోల్పోవాలి?" అంటూ ప్రజలు కోపంగా ప్రశ్నిస్తున్నారు. రక్తరుచి మరిగిన ఈ పెద్ద పులి రోజుకో ఊరిలో పంజా విసురుతోంది. 33 గ్రామాల ప్రజలు పులి కట్టడి, నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలి : మంత్రి కొండా సురేఖ







## ప్రభుత్వ పథకాలే అస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్లండి

## ఐక్యతతోనే విజయం సాధ్యం.. ఏదులాపురం సన్నాహక సభలో పిలుపు

**అక్షర విజేత ఏదులాపురం :** మున్సిపల్ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా కదలాలని, సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మున్సిపల్ ఎన్నికల క్షేత్రంలో పార్టీ జెండా రెపరెపలాడడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఐక్యమత్యమే మహాబలం అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసం పోటీ ఉండటం సహజమని, అయితే పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఐక్యంగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. మున్సిపాలిటీలోని 32 వార్డులకు గాను కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు బరిలో నిలవడంపై ఆమె స్పందిస్తూ, మనలో మనమే కొట్లాడుకుంటే మూడో వ్యక్తి గెలిచే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నేతలు చొరవ తీసుకుని అభ్యర్థులందరినీ ఏకతాటిపైకి తేవడం అభినందనీయమని పేర్కొన్న మంత్రి, వార్డుకు ఒక్కరే అభ్యర్థి ఉండేలా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రజాక్షేత్రంలో సంక్షేమ విజయాలు**

మున్సిపాలిటీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులతో రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పెంపు వంటి పథకాలు ప్రతి కుటుంబానికి కొండంత భరోసా ఇచ్చాయని ఆమె గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సారథ్యంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఇదే ఊపుతో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని ఆయనకు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**ప్రచార హోరుకు సర్వం సిద్ధం**

సోమవారం ఉదయం నాటికి అభ్యర్థులందరికీ బి-ఫామ్‌లు అందజేస్తామని, అప్పటి నుంచే ముమ్మర ప్రచారం మొదలుపెట్టాలని మంత్రి సూచించారు. వార్డుల్లో ఘన విజయం సాధిస్తేనే మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కుతుందని, ఐక్యతతోనే అది సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, తుంబూరు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది మురళీధర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి





**అక్షర విజేత రేవల్లి, వనపర్తి , ప్రతినిధి :** వనపర్తి పట్టణం 28 వార్డులో ప్రముఖ న్యాయవాది మురళీధర్ రెడ్డి గారు మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. భగవంతుడుకుటుంబసభ్యులకుశాంతి కలిగించాలని మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# వనం వారి కృష్ణాపురం,ముత్తారం గ్రామాల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం

## సర్పంచ్ లు పర్ణకోల సరళా , లంజపల్లి మమత మరియు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో

## ఖమ్మం శరత్ మ్యాక్సీ విజన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో




**అక్షర విజేత ముదిగొండ:** నేడు ది 02న సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం,స్థలం వనం వారి కృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సమయం ది 02.02.2026 సోమవారం ఉదయం 08:00 గంటల నుండి,కంటికి రోగాలకు సంబధించిన కంటి చూపు పరీక్షలు కంటి పొరలు ఉంటే వారికి తరువాత వారి హాస్పటల్ మరియు సర్పంచ్ సహకారముతో ఉచిత కంటి ఆపరేషన్.క్యాంప్ కు వచ్చు రోగులు తమ ఆధార్ కార్డు ను తీసుకొని రాగలరు కావున ఈ సదవకాశాన్ని రెండు గ్రామాల మరియు పరిసర గ్రామ ప్రజలు అందరూ వినియోగించుకోగలరు అని ప్రార్థన.మరిన్ని వివరాలు 9133622252,7287845001.

# తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్

## సిట్ విచారణకు కెసిఆర్ ను పిలవడం సిగ్గుచేటు

## బిఆర్ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీట్ పేరుతో పిలిచి అవమానించడం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షుడు, కరీంపూర్ మాజీ సర్పంచ్ సుందరి అనిల్ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాలతో కోట్ పల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు పంపినందున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరి అనిల్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిద్రలేని రాత్రులు గడిపిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చునో కెసిఆర్ చచ్చుడో అనే రీతిలో తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిని సీట్ పేరుతో విచారించడం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరికి న్యాయం జరగడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచాడని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షతో కెసిఆర్ కుటుంబాన్ని వేధించడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రతి ఒక్కరు గుండెల్లో ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ పెంపు హర్షణీయం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం 2026--27 సంవత్సరానికి స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధి కోసం ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ పెంచడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జన్యావుల రామకృష్ణ అన్నారు. ఈ నిర్ణయం కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి కీలకంగా మారుతుందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించడం దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. రహదారులు, రైల్వేలు, పట్టణాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులు పెరగడం వల్ల దేశవ్యాప్తంగా అభివృద్ధి వేగం పెరుగుతుందని చెప్పారు. హైదరాబాద్ ఐటీ, ఫార్మా, పరిశ్రమల కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో ఈ బడ్జెట్‌లో తీసుకున్న చర్యలు నగర ప్రగతికి తోడ్పడతాయని అన్నారు. ఎంఎస్ఎంఈ లు, స్టార్టప్‌లు, యువత ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ బడ్జెట్ దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం దృష్ట్యా రూపొందించబడిందని జన్యావుల రామకృష్ణ స్పష్టం చేశారు.

# సీఎంకప్ మండల స్థాయి కో కో క్రీడాకారులకు టీ షర్టు అందజేత





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో సీఎం కప్ మండల స్థాయి బాలుర కో కో క్రీడాకారులకు కొత్త జెర్సీలను సూర్యదేవర ప్రకాశం గుప్త జ్ఞాపకార్థం తమ కుమారుడు సూర్యదేవర కార్తీక్ కోకో క్రీడాకారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ క్రీడాకారులంతా మంచిగా ఆటలోరాణించి గణపురం కీర్తిని పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కెప్టెన్ గడ్డమీది రాకేష్,యాకుబ్ పాషా, అజయ్,నరేష్,వెంకటేష్,శివాజీ ,బాబా,నవదీప్ ,అంజత్, జాషువా పాల్గొన్నారు.

# మన దేవతలను దర్శించుకొని, మొక్కులు సమర్పించిన మొగుళ్లపల్లి మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్..



**అక్షర విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి( ఫిబ్రవరి 2 ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల ఫోటోగ్రాఫర్ సభ్యులు ముల్కల పల్లి-మొగుళ్ళ పల్లి మినీ మేడారం సమ్మక్క సారలమ్మ లను దర్శనం చేసుకొని మొక్కు లు సమర్పించారు..వారు మాట్లాడుతు, సమ్మక్క సరళ మ్మ దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో వర్ధిల్లాలని వారు వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం మండల సమావేశం ఏర్పరచుకున్నారు, ఈ కార్య క్రమం లో కమిటీ అధ్యక్షులు నాసాని విద్యాసాగర్, వైస్ ప్రెసిడెంట్ బాలవేని వీరస్వామి,గౌరవ అధ్యక్షులు రాజేందర్, ప్రధాన కార్యదర్శి నాగపూరి తిరుపతి, కోశాధికారి మాచర్ల వెంకట్, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు నాగపూరి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యుడు సప్పిడి మహేందర్, ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యుడు పాండవుల రవి, ఫోటోగ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయాలు దిగజారిపోయాయని అంబటి వ్యాఖ్యలపై వల్లారపు శ్రీనివాస్ ఆగ్రహం

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు క్షమించరానివి...

## కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి: టిడిపి నేత



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** రాజకీయాల్లో సంయమనం తగ్గిపోతుందని, అంబటి రాంబాబు ఇటీవల చేసిన వ్యాఖ్యలు దానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ విమర్శించారు. చంద్రబాబునాయుడిపై అంబటి రాంబాబు మాట్లాడిన తీరు అనుచితమని పేర్కొంటూ ఆయన తీవ్రంగా స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ వల్లారపు శ్రీనివాస్, నాయకులపై అసభ్యకరమైన భాష ఉపయోగించడం సభ్యసమాజం ఆమోదించదన్నారు. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమైతే కూడా, వ్యక్తిగత దూషణలు చేయడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజల్లో అపోహలు కలిగించి, రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేస్తాయని ఆరోపించారు. వైసీపీ నేతల ప్రవర్తన వల్ల రాష్ట్రంలో రాజకీయ సంస్కృతి దెబ్బతింటోందని, గతంలో కూడా అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉదాహరణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలపై సంబంధిత అధికారులు కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో మర్యాదపూర్వక సంభాషణలు కొనసాగాలని, వ్యక్తిగత విమర్శలకు బదులుగా ప్రజా సమస్యలపై చర్చ జరగాలని వల్లారపు శ్రీనివాస్ సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజ్ఞతతో ఓటు వేయాలి

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ పటేల్..



**అక్షరవిజేత:జయశంకర్ భూపలపల్లి జిల్లా ప్రతినిది :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలందరూ తమ ఓటు హక్కును విజ్ఞతతో, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ పటేల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, స్థానిక అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భయాలు, ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి ఓటరూ స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ పాలన బలోపేతం కావాలంటే ప్రజల చైతన్యపూరిత భాగస్వామ్యం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేసిన చల్లా ధర్మారెడ్డి..



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి అక్రమ సిట్ నోటీసులు అందివ్వడాన్ని ఖండిస్తూ.. రేవంత్ రెడ్డి సర్కారుకి భారత రాజ్యాంగం,చట్టాలపై అవగాహన కల్పించాలని కోరుతూ పరకాల పట్టణంలోని డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వినతి పత్రాన్ని అందచేసినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికే ఓటేయండి,కాంగ్రెస్ తోనే అభివృద్ధి -మంత్రి కొండా సురేఖ





**అక్షర విజేత ఖమ్మం :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి రాష్ట్ర అటవీ పర్యావరణ,దేవాదాయ శాఖామశీత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.**

గత పాలకులు ప్రజా శ్రేయస్సు మరచారని, రేషన్ కార్డులు ఇవ్వకుండా, డబుల్ బెడ్ రూంలు తూతూ మంత్రంగా కొనసాగిచారని,కోట్లాది రూపాయలు దండుకోవటమే పరమావధిగా పరిపాలనగావించారని ఎద్దేవా చేశారు.అందుకు ప్రజలు గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పి,కాంగ్రెస్ పార్టీ కి అధికారాన్ని కట్టబెట్టారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా పాలన గావిస్తున్నామని,పేదలకు రేషన్ కార్డులు, ఉచిత బస్ సౌకర్యం,నిరుపేదలకు, ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు రుణమాఫీ అనేక అభివృద్ధి పనులను చేసి అన్నివర్గాల ప్రజల మన్ననలుపొందామని అందుకు నిదర్శనం మొన్న జరిగిన గ్రామీణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను అధిక సంఖ్యలో గెలిపించారని దాని ఫలితంగా ప్రజాపాలన గావిస్తున్న మా ప్రభుత్వానికి మద్దతుగా భావిస్తున్నామని ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి పనులనుచేస్తున్నామని,అదేవిధంగా మునిపాలిటీలలోని ప్రజలు మున్సిపాలిటీల అభివృద్ధి జరగాలనే దిశగా పయనించాలని ప్రజా మద్దతుతో మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లగా ఒకరి కంటే ఎక్కువ ఉన్న దగ్గర శాసనసభ సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసి గెలిచే అభ్యర్థులను ఎన్నుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఏ ఐ సి సి సెక్రటరీలు మరియు మంత్రివర్గ సభ్యుల సూచనల మేరకు అభ్యర్థుల ఎంపిక సజావుగా జరుగుతుందని,ఎక్కడైనా పొరపొచ్చాలు ఉంటే నాయకుల మధ్య సమన్వయం చేస్తామని, అదే విధంగా అధినాయకత్వానికి వివరిస్తామని అన్నారు. పాత్రికేయులు అందరు గత ప్రభుత్వానికి,ప్రజా పాలన గావిస్తున్న ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు దొబ్బల సౌజన్య వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్,జెర్రిపోతుల అంజనీ కుమార్,ముళ్ళపాటి సీతారాములు, రంగా జనార్ధన్, ఏలూరి రవికుమార్, గజ్జి సూర్యనారాయణ,బచ్చలకూరి నాగరాజు, బెజ్జం గంగాధర్ ,కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి
# గొట్టిముక్కల సర్పంచ్ సుద్దగళ్ల సంగీత




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్,వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో ఆదివారం వికారాబాద్ మండలం గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ సుద్దగళ్ల సంగీత లింగమయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సర్పంచ్ సంగీత లింగమయ్యను పార్టీలోకి ఆహ్వానించారు.గొట్టిముక్కల గ్రామం నుంచి దాదాపు 50 మంది సర్పంచ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా స్పీకర్,వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుందన్నారు.గ్రామ అభివృద్ధికి తమ సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు.ఆయా గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పాలనకు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.అనంతరం సర్పంచ్ సుద్దగళ్ల సంగీత లింగమయ్య మాట్లాడుతూ.. తాము ఇండిపెండెంట్ గా గెలవడం జరిగిందని,కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తమ గ్రామ అభివృద్ధికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి,నాయకులు తదితరులు ఉన్నారు.

# సిట్ విచారణ పేరుతో
# కేసీఆర్‌పై వేధింపులు అప్రజాస్వామికం

మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి




**అక్షర విజేత కృష్ణ :** తెలంగాణ తెచ్చిన నాయకుడిపై కక్ష సాధింపుకు రేవంత్ ప్రభుత్వం దిగజారింది అని సిట్ విచారణ పేరిట బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) వేధించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిపై రాజకీయ కక్షతో చర్యలకు పాల్పడటం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు కేసీఆర్ సిట్ విచారణకు హాజరుకానున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. తెలంగాణ అంతటా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను తగలబెట్టడంతో పాటు, నియోజకవర్గ స్థాయిలో భారీ ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ లు నాయకులు పార్టీ పెద్దలు యువజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చారిత్రాత్మక పరకాలను పూర్వ వైభవాన్ని తీసుకువస్తా

పరకాల పట్టణ కేంద్రాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తా

మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాం




**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని పద్మశాలి భవన్లో నిర్వహించిన పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకముందు శ్రీ భక్త మార్కండేయ, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పరకాల శాసనసభ్యులుగా తనను గెలిపించడంలో పద్మశాలి కులస్తులది క్రియాశీలకమైన పాత్ర ఉందని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన పద్మశాలి సోదరులు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే విధమైన సహకారం అందించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఒక ప్రత్యేకమైన డి పి ఆర్ వ్యవస్థతో మంచినీటి వ్యవస్థ, సిసి రోడ్, డ్రైనేజ్ వ్యవస్థ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరకాలను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని,ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాస్క్ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# అంబటి రాంబాబు అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఖమ్మం జిల్లా టీడీపీ నేతలు






**అక్షర విజేత ఖమ్మం:** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు ఖమ్మం ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు, మరియు హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, వడ్డేం విజయ్, లు టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... మా జాతీయ నాయకుడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుని చెప్పలేని విధంగా బూతు మాటలతో అసభ్యకరంగా మాట్లాడిన అంబటి రాంబాబును కఠినంగా శిక్షించాలని, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఇలా తిట్టడం అనేది గోరాతి ఘోరమైన చర్య ఇలాంటి దుర్మార్గులను ఉపేక్షించేది లేదనీ, ప్రతిపక్ష హోదా కూడా లేని వైసిపి నేతలు ఇలా గుండాల వలే ప్రవర్తించడం సరికాదని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం, వ్యక్తి నీ ఉద్దేశించన భాష అత్యంత హేయమైనది. ఒక బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి "బూతు పురాణం" అందుకోవడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ఇది వ్యక్తిగత దూషణ, అసభ్యతతో, సంస్కారహీనమైన భాషతో కూడుకున్నది. ఇది తెలుగు రాజకీయ సంస్కృతిని దిగజార్చేలా ఉంది గౌరవప్రదమైన పదవిలో ఉన్న వ్యక్తిపై బహిరంగంగా బూతులు మాట్లాడటం రాజ్యాంగాన్ని అవహేళన చేసి వ్యవస్థలను అగౌరవపరచడమే. ప్రజల మధ్య విద్వేషాలను ప్రేరేపించేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసభ్య పదజాలంతో మాట్లాడటం చట్టరీత్యా నేరం. సమాజంలో ఇలాంటి ధోరణిని పునరావృతం కాకుండా అరికట్టాలంటే ఇలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రెండేళ్లయినా పిచ్చి కుక్కల్ని ఇంకా మొరగనిస్తున్నందుకు, నీచ నికృష్ట నాయకులను, ఇంకా సమాజంలో తిరగనిస్తున్నందుకు, చంద్రబాబు , పవన్ కళ్యాణ్ , చాలా సీరియస్ గా అలోచించి, నిర్ణయాలు తీసుకోవాలనీ లేదా రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చి, అల్లర్లు సృష్టించి, అభివృద్ధిని అడ్డుకొని పారిశ్రామిక పెట్టుబడి దార్లను వెనక్కు వెళ్ళేటట్లు చేసి, రాష్ట్రపతి పాలనా దిశగా రాష్ట్రాన్ని తీసుకెళ్లాలని, ఆ దుర్మార్గుల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు, అనంతరం టిడిపి కార్యాలయం నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీగా బయలుదేరి స్థానిక జిల్లా పరిషత్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని రాజ్యాంగ పరిరక్షణ కోసం అంబేద్కర్ కి వినతిపత్రం అందించడం జరిగింది, కొద్దిసేపు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తా సీతయ్య, మందడపు సుధాకర్, వాసిరెడ్డి భాస్కరరావు, గుండెపిన్నీ నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్, నల్లమల శ్రీనివాస్, మునగపాటి సంపత్, తలపనేని జయరాం, ఓర్సు కృష్ణ, తాడిశెట్టి స్వాతి, మంగమ్మ, పావని, లావణ్య, కందిబండ నరసింహారావు, చింతనిప్పు నాగేశ్వరరావు, కూచిపూడి జై, కృష్ణ ప్రసాద్, కృష్ణమాచారి, కొలికొండ మురళి, కాసాని బ్రహ్మం, ఎల్లంకి నరసింహారావు, చావా నరేందర్, కోవెలమూడి జగదీష్, ఎర్నం జేమ్స్, వాడపల్లి బిక్షపతి, నారాయణ, శ్రీనివాస్, కర్నాటి సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణంలోని దళిత
# వాడలను మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తాం

దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఆర్ఆర్ గార్డెన్ లో దళితుల ఆత్మీయ సమ్మేళనంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి..



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్ నందు నిర్వహించిన మాదిగకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....దళితులు ఎప్పుడూ కాంగ్రెస్ వైపే ఉన్నారని, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.గడిచిన శాసనసభ,పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి తల్లి సోనియా గాంధీ చేసిన కృషి మరువలేనిదని,దళితుల అభ్యున్నతి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తామని,తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సౌకర్యాలు పకడ్బందీగా కల్పిస్తామని తెలిపారు.దళితులను నిలువెత్తున మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని, దళిత ముఖ్యమంత్రి చేస్తానని, తెలంగాణ కాపలా కుక్కగా ఉంటానని చెప్పిన కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యి దళితులను మోసం చేశాడన్నారు.కాంగ్రెస్ పాలనలోనే నిజమైన న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దామెర లో నిరసన ..ధర్నా..

కాంగ్రెస్ మొండి వైఖరి నశించాలి



**అక్షర విజేత: హన్మకొండ/దామెర :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు..బంగారు తెలంగాణా అభివృద్ధి ప్రదాత మాజీమంత్రి వర్యులు కె.సి.ఆర్. పైన కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను ఖండిస్తూ..నల్ల కండువాలు..నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం ఆదివారం రోజున దామెర మండల బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసిన సీఎం రేవంత్ రెడ్డి, తన పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసుల బనాయిస్తున్నారని విమర్శించారు.అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ తెచ్చిన నాయకుడిని టార్గెట్ చేయడం అంటే రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను అవమానించడమేనని చల్లా స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం, ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇటువంటి కుట్రలు చేస్తోందని దుయ్యబట్టారు. ఈ కక్ష సాధింపు రాజకీయాలు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇది సిట్ కాదు... కాంగ్రెస్ కుట్ర

సీఎం దిష్టి బొమ్మ దగ్ధం..!



**అక్షర విజేత: హన్మకొండ/వరికోల్ :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు కేసీఆర్ కి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ, నేడు పరకాల నియోజకవర్గం నడికుడ మండలము వరికోల్ గ్రామం లో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమాములో నడికూడ మండల మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి మాట్లాడతూ.. కాంగ్రెస్ ?ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ 'సిట్' విచారణ కేవలం మన బిఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించడానికి వేసిన ఒక ఎత్తుగడ అని ఆయన అన్నారు. విచారణ పేరుతో భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారు అని ఆయన అన్నారు. హామీల నుంచి తప్పించుకునే ప్రయత్నం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేక, రైతుల రుణమాఫీ పూర్తి చేయలేక, నిరుద్యోగులను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వం... ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తోంది. అభివృద్ధి ఆగిపోయింది, కానీ కక్ష సాధింపు చర్యలు మాత్రం వేగంగా సాగుతున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి బిఆర్ఎస్ వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్‌పై ఆరోపణలు ఆపాలి

కాంగ్రెస్‌కు బిఆర్ఎస్ నేత సతీష్ అరోరా హెచ్చరిక



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కూకట్పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనవసర ఆరోపణలు చేసి బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలకైనా తెగించి పోరాడిన గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సంబంధం లేని అంశాల్లో నోటీసులు జారీ చేయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సరైన సమయంలో ప్రజల తీర్పు స్పష్టంగా బయటపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలో అగ్రగామిగా నిలిపారని, ఆయన లేకపోతే తెలంగాణ సాధ్యమయ్యేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమ ఫలితంగా రాజకీయ అవకాశాలు పొందిన నాయకులు ప్రజా సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఇదే ధోరణి కొనసాగితే భవిష్యత్తులో కాంగ్రెస్ నాయకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సతీష్ అరోరా వ్యాఖ్యానించారు.

# 119వ డివిజన్‌లో శివాలయ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్ పరిధిలోని అస్మత్‌పేట్ చత్రిగడ్డ ప్రాంతంలో నిర్మితమైన నూతన శివాలయంలో శివయ్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయులు ముద్దం మహేష్ యాదవ్, ముద్దం మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు. శివయ్య విగ్రహ ఆగమ కార్యక్రమంలో భాగస్వాములై, పూలమాలలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 28 వరకు "30 పోలీస్ యాక్ట్" అమలు

## జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, ఈ నెల (ఫిబ్రవరి) 1వ తేదీ నుండి 28వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రకటించారు. ప్రజా జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ చట్టం అమల్లో ఉన్న సమయంలో జిల్లా పరిధిలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు ప్రజలు గుంపులుగా చేరే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. పండుగలు లేదా రాజకీయ సభల పేరుతో నిర్వహించే ఏ కార్యక్రమమైనా సరే, నిర్వాహకులు కనీసం వారం రోజుల ముందుగా సంబంధిత పోలీసు అధికారులకు దరఖాస్తు చేసుకుని లిఖితపూర్వక అనుమతి పొందాలని సూచించారు. అనుమతి పొందిన వారు కూడా నిర్దేశించిన నిబంధనలను అతిక్రమించకూడదని, ధ్వని కాలుష్యం కలిగించేలా లౌడ్ స్పీకర్లను పరిమితికి మించి వాడకూడదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించేలా ప్రవర్తించినా, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రహదారులను దిగ్బంధించినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్) వంటి వాటిలో తప్పుడు ప్రచారాలు చేసే వారిపై పోలీసు నిఘా ఉంటుందని, వారి పైన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా పోస్టులు పెట్టినా, రెచ్చగొట్టే వ్యాఖ్యలను షేర్ చేసినా ఐటీ యాక్ట్, 30 పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, జిల్లా ప్రజలందరూ పోలీసు యంత్రాంగానికి సహకరించాలని, చట్టాన్ని గౌరవించి శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని ఎస్పీ కోరారు.

# ఉద్యోగంలో చేసిన సేవలు స్థిర స్థాయిగా నిలుస్తాయి







**అక్షర విజేత దేవరపల్లి :** దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యు లు బి మౌనిక డాక్టర్ సతీష్ లు పేర్కొన్నారు దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఎడ్యుకేటర్గా పనిచేస్తున్న శృంగవరపు వెంకటరమణ పదవి విరమణ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో డాక్టర్ మౌనిక డాక్టర్ సతీష్ లు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగం పొంది అంచలంచులుగా పదోన్నతులు పొంది అనేక సేవలందించిన వెంకటరమణ సేవలు గుర్తింపుగా గుర్తింపుగా నాలుగుసార్లు ఉత్తమ ఉద్యోగ అవార్డులు సాధించారని వారి పేర్కొన్నారు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు శృంగవరపు వెంకటరమణ గంగా భవానిదంపతులను పిహెచ్ఈ వైద్యులుసిబ్బంది పలువురు అధికారులు సిబ్బంది ఘనంగా సత్కరించి వెంకటరమణ చేసిన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఉద్యోగంలో చేసిన సేవలు చాలా తృప్తి పొందానని నాలుగుసార్లు ఓతమ ప్రశంస పాత్రలను అనుకున్నానని వైద్య ఆరోగ్య శాఖలో సుమారు ఎన్ని సంవత్సరాల నుండి 32 సంవత్సరాల పాటు పని చేస్తామని అధికారులు సిబ్బంది సహాయ సహకారాలు ఎన్నటికీ మర్చిపోనని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గౌరీపట్నం సిహెచ్ఓ ఏ శ్రీకృష్ణుడు హెచ్ ఎస్ అశోక్ వర్ధన్ దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు బి ఇస్తేర్ రాణి సంజీవ్ కుమార్ గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గుడిహత్నూర్‌లో ఎండీఎం కార్మికుల మండల సమావేశం







**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఎండీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కుంటాల రాములు నాయకత్వంలో ఎండీఎం మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల నాయకురాలు రుకుబాయి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కుంటాల రాములు మాట్లాడుతూ గుడిహత్నూర్ మండలంలో పనిచేస్తున్న ఎండీఎం మధ్యాహ్న భోజన కార్మికులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. గతంలో ఏఐటీయూసీ నాయకత్వంలో పెండింగ్ బిల్లులు, జీతాలు, కోడిగుడ్ల బిల్లులు, వేతనాల పెంపు కోసం ఎన్నో ధర్నాలు, సమ్మెలు, వంటల బంద్ కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వాలు ఎండీఎం కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. 23 సంవత్సరాలుగా బడి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నప్పటికీ ఎండీఎం కార్మికులను కార్మికులుగా గుర్తించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి, కార్మికులుగా గుర్తించి యూనిఫాం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల వేతన పెంపును వెంటనే అమలు చేయాలని కోరారు. ఎండీఎం పథకాన్ని ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నాలు చేస్తే కార్మికులు తీవ్రంగా ప్రతిఘటిస్తారని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు, వర్కర్ల జీతాలు వెంటనే చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్‌గా రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలో జరిగే జిల్లా మహాసభకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని, సమావేశాలు, ధర్నాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం గుడిహత్నూర్ మండల ఎండీఎం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా రుకుమాబాయి, మండల అధ్యక్షులుగా గాంధారిభాయి, గౌరవ అధ్యక్షులుగా ఎస్.కె. ఉస్మాన్‌ను ఎన్నుకున్నారు. కుంటాల రాములు నాయకత్వంలో ఐదుగురు సభ్యులతో మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సుగుణబాయి, సోంబాయి, లక్ష్మి, అడల్లేబాయి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను ముట్టుకుంటే అగ్గి రాల్చుడే

### కెసిఆర్ ను సిట్ విచారణకు పిలవడం దురదృష్టకరం

### కాంగ్రెస్ ప్రభుత్వం కేసులపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు



**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి మండలంలోని కొలిమికుంట కరీంనగర్ రాష్ట్ర రహదారిపై ర్యాలీ ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు సిట్ విచారణ పేరుతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ముట్టుకుంటే రాష్ట్రంలో అగ్గి రాస్తుందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం చొప్పదండి మండలంలోని కొలిమికుంట రాష్ట్ర రహదారిపై సుమారు 1000 మందితో బైక్ ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ మాట్లాడుతూ సిట్ విచారణ పేరుతో ,చావు నోట్లోకి పోయి తెలంగాణ తెచ్చిన కెసిఆర్ ను సిట్ విచారణకు పిలవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ఎక్కడ నివాసం ఉంటాడు పోలీస్ యంత్రాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వ దద్దమ్మలకు తెలవదా అని మండిపడ్డారు. గోడలకు నోటీసులు అంటించి విచారణకు పిలవడం అవమానకరంగా భావిస్తున్నామని అన్నారు. సిట్ విచారణకు నిరసిస్తూ నియోజకవర్గంలో బైక్ ర్యాలీలు ధర్నాలు చేపట్టామని తెలిపారు. తెలంగాణ సాధించి కెసిఆర్ ప్రభుత్వంలో అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రాన్ని నడిపించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని కొనియాడారు. ఈ రెండున్నర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు అబద్ధాలు అవమానాలు లొట్ట పీసు కేసులు పెడుతూ కేసీఆర్ను అవమానపరుస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు నెరవేర్చక అసమర్థత పాలన చేస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో తుగ్లక్ తుపాకి రాముని పాలన నడుస్తుందని ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై శ్రద్ధ పెట్టి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ను అవమానపరిచే విధంగా చూస్తే టిఆర్ఎస్ సైనికులు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్,మాజీ జెడ్పిటిసిలు ఇప్పనపల్లి సాంబయ్య, మాచర్ల సౌజన్య -వినయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆర్యలు చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి ,మాజీ సింగల్ విండో చైర్మన్ మునుపాల తిరుపతిరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి ,సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్లు నలమచు రామకృష్ణ మాడూరి శ్రీనివాస్ ,కొత్తూరి మహేష్ , కొత్తూరినరేశ్ బైరి కనుకయ్య ఎండి అజ్జు పార్టీ నాయకులు గాండ్ల లక్ష్మణ్, వెల్మ నాగిరెడ్డి, జహీర్ ,పెద్దెల్లి అనిల్, నరేశ్ నితీష్ రాజశేఖరూ మందలవన్ ,తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకన్నను దర్శించుకున్న మండల టిడిపి నాయకులు







**అక్షర విజేత నల్లజర్ల :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సహకారంతో ఆదివారం తిరుమల వెంకన్నను దర్శించుకున్నారు. కాణిపాకం గణపతి స్వామి శ్రీనివాస మంగాపురం, అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారు ఈ యాత్రలో నల్లజర్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతని సత్యనారాయణ తో పాటు నల్లజర్ల మండల సీనియర్ నాయకులు పెద్దలందరూ యాత్రలో పాల్గొన్నారు



# ఓల్డ్ బోయిన్పల్లిలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

### 250 మందికి వైద్య సేవలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్‌లో నోవా కేర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా హెల్త్ చెకప్ శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని గంగపుత్ర సంఘం కమ్యూనిటీ హాల్‌లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రారంభించారు. ఈ శిబిరాన్ని మల్లేష్ యాదవ్ (రాజు) ఆధ్వర్యంలో నిర్వహించారు. దుబాయ్ గేట్ సమీపంలోని అస్మత్‌పేట్ మెయిన్ రోడ్, ఓల్డ్ బోయిన్పల్లిలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 250 మంది స్థానికులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో నోవా కేర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రాజు గడ్డం, డాక్టర్ ప్రవీణ్ పెద్ది, అడ్మిన్ డాక్టర్ వి. కృష్ణ, మేనేజర్ సందీప్ కుమార్, డాక్టర్ సిహెచ్. హాసిని, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, నర్సింగ్ సిబ్బంది వైద్య సేవలు అందించారు. రాములన్న, లలిత గౌడ్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేట మండల కేంద్రంలో కెసిఆర్ సీట్ నోటీస్ కు నిరసన గా ర్యాలీ



**అక్షర విజేత మాసాయిపేట :** మాసాయిపేట మండల కేంద్రంలో కెసిఆర్ కు సీట్ నోటీసు ఇచ్చినందున టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన నిరసన ర్యాలీలను శాంతియుతంగా ముగించారు. మాసాయిపేట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్న చౌదరి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ర్యాలీని నిర్వహించారు. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ సీటు నోటీసులు గాని రాజకీయ ఆరోపణలు గానీ ఆయనను భయపెట్టలేవు ముందుగా 6 గ్యారంటీ అమలు చేసి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల బిఆర్ఎస్ ఎంపీటీసీలు , సర్పంచులు మాసాయిపేట మండల బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు మద్దతుగా ఓల్డ్ బోయిన్పల్లి నుంచి భారీగా బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె.సి.ఆర్‌కు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తెలంగాణ భవన్‌కు బయలుదేరారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ చేపట్టారు. కేసీఆర్ నాయకత్వానికి సంఘీభావం తెలుపుతూ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, కేసీఆర్ తెలంగాణ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

# గుర్తు తెలియని మహిళా మృతి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ ఆలయం వద్ద బిక్షాటన చేసే మహిళ మృతి చెందినట్లు 3వ టౌన్ ఎస్సై హరిబాబు తెలిపారు. జనవరి 10వ తేదిన కంఠేశ్వర్ ఆలయం ఎదుట గత కొన్ని రోజులుగా భిక్షాటన చేస్తూ చనిపోయిందని ఆమె వయస్సు సుమారు 40 --45 వరకు ఉంటుందన్నారు. ఆమె వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. గుర్తుతెలియని మహిళా మృతదేహం గురించి ఏమైనా సమాచారం ఎవరికైనా తెలిసినచో 3 టౌన్ పోలీస్ స్టేషన్ కు లేదా ఫోన్ నెంబర్ 8712659839 కు సంప్రదించాలన్నారు.

# మల్లాపూర్ లో మహాత్మ గాంధీ కి ఘననివార్లు అర్పించిన మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు

### కప్పర సాయి ఆధ్వర్యంలో..



**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలో మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివార్లు అర్పిచిన మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ సినియర్ నాయకులు దంతురి రాజు పీజీ సుదర్శన్ డివిజన్ వర్కింగ్ ప్రాసిడెంట్ కోయగూర బాలరాజ్ వైస్ ప్రాసిడెంట్ జానీ భాయ్ మెరుపుల బాలరాజ్ జెమిలా బేగం ప్రభాకర్ రెడ్డి పార్వతాలు ముజిబ్ జానీ. టిల్లు ముదిరాజ్ ఉపేందర్ నవీన్ గౌడ్ ఉపేందర్ రెడ్డి శైలేజా నిర్మల రెడ్డి సునీతా విజయ్ రెడ్డి బ్రమాచారి సాయి టిల్లు సాయి జయంత్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కప్పర సాయి కిరణ్ గౌడ్ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.



# పరకాల గడ్డపై ఎగిరేది ధర్మ సమాజ్ పార్టీ జెండానే..!

జిల్లా కన్వీనర్ మైదం రవి



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** రాబోయే పరకాల మున్సిపల్ ఎన్నికల యుద్ధంలో అగ్రకుల పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలను ఢీకొట్టి, పరకాల గడ్డపై ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్ పి) విజయకేతనం ఎగురవేస్తుందని ఆ పార్టీ జిల్లా కన్వీనర్ మైదం రవి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం పరకాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మైదం రవి అగ్రకుల పార్టీలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల్లో గెలవడానికి అగ్రకుల పార్టీలు కోట్ల రూపాయలను విచ్చలవిడిగా వెదజల్లడానికి సిద్ధమయ్యాయని, ఆ ధన బలాన్ని ప్రజా బలంతో అడ్డుకుంటామని హెచ్చరించారు. పరకాల మున్సిపాలిటీలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆకాంక్షలకు ప్రతిరూపంగా ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలుపుతున్నట్లు ప్రకటించారు.అగ్రకుల పార్టీల అసమర్థ పాలనకు, దోపిడీకి ఈ ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడతారని, బహుజనుల పార్టీగా డీఎస్పీ అజేయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చుక్క రత్నాకర్, జిల్లా కోశాధికారి కొట్టే యేసేబు, మండల అధ్యక్షులు బొచ్చు నాగరాజు పాల్గొన్నారు. వీరితో పాటు కోడపాక ప్రతాప్, ఎల్లస్వామి, సురేష్, భాస్కర్, తిరుపతి, విష్ణు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ మద్దతు తెలిపారు

# మందులు అన్ని అందుబాటులో ఉండాలి







**అక్షరవిజేత,టేక్మాల్ :** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీహెచ్సీలలో మందులన్నీ అందుబాటులో ఉండాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య అధికారులకు సూచించారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని పీహెచ్సీనీ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మందుల గదిని, రోగుల రుములను, వైద్యుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఏ మందులు అందుబాటులో ఉన్నాయో అని అడిగారు.డ్యూటీ డాక్టర్ ఎవరు? రాత్రి వేళలో ఎంతమంది వైద్యులు,సిబ్బంది ఉంటున్నారని వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని, పరిశుభ్రమైన వాతావరణం లో వైద్యం అందించాలని, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని వైద్య సిబ్బంది నీ ఆదేశించారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకర్షించిన ఇంటింటి ప్రచారం

వార్డు అభివృద్దే నా ముఖ్య లక్ష్యం

14 వార్డు అభ్యర్థి కొజ్జెంకి దుర్గప్రసాద్



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ 14 వార్డు అభివృద్దే నా ముఖ్య లక్ష్యమని, సమస్యలు లేని వార్డుగా తీర్చి దిద్దడమే పనిగా పెట్టుకంటానని బీజేపీ అభ్యర్థి కొజ్జెంకి దుర్గప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం వేడెక్కుతోంది. 14వ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొజ్జెంకి దుర్గప్రసాద్ నిర్వహించిన ఇంటింటా ప్రచారం ప్రజల దృష్టిని ఆకర్షించింది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన తన పార్టీ కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. వార్డు పరిధిలోని ప్రతి వీధిని చుట్టుముడుతూ దుర్గప్రసాద్ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, బీజేపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరించారు. అంతే కాకుండా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందాలంటే స్థానిక మున్సిపాలిటీల్లోనూ బీజేపీ జెండా ఎగరాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అదే విదంగా వార్డులో డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా వీధి దీపాల వంటి సమస్యలను వీటన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపిస్తానని దుర్గప్రసాద్ హామీ ఇచ్చారు. ప్రచారంలో స్థానిక మహిళలు ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలికారు. యువత, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని భారత్ మాతా కీ జై నినాదాలతో వార్డును హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో చిన్నెంకి శ్రీనివాస్, కొజ్జెంకి సదుర్శన్, కందాడ మాణిక్యం, పొట్ట నర్సింలు, జి. వెంకటేష్, పాస్టర్ యాదయ్య, సిద్ది మహేందర్, కొనాయి సురేష్, కె.సత్యనారాయణ, కుమ్మరి మల్లేష్, సాయి, ప్రవీణ్, సిద్ది నవీణ్, సిద్ది సురేష్, రవీ, ఎం. శివకుమార్, జి. చంటి, జి. నిఖిల్, సిద్ది బాలు, ఎద్దుమూతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్న పూర్వ విద్యార్థులు



**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట ఉన్నత పాఠశాల లో 2002-03 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం లక్ష్మినగర్ లో ఘనంగా జరిగింది. 23 సంవత్సరాల తర్వాత విద్యార్థులు అందరూ కలసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు బాలయ్య, మోహన్ రాజు, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, శ్రీధర్ రావు, విట్టలేశ్వర్ లను సన్మానం చేశారు. కార్యక్రమ ఏర్పాట్లను నర్సింలు, నరేష్, అనిల్, అబిద్, సాయికృష్ణ, నవీన్, దయానంద్, రమాదేవి, విజయలక్ష్మి,నిరోష తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# వాహనాల తనికి నిర్వహించిన పోలీసులు



**అక్షర విజేత పిట్లం 1 :** పిట్లం మండలలోని గుడితాండ సమీపంలో ఆదివారం పోలీసులు వాహన తనిఖీ నిర్వహించారు ఎస్సై వెంకట్రావు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువీకరణ పత్రాలతో ఉండాలి అని తెలిపారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని, నంబర్ ప్లేట్లేని వాహనాలను రోడ్డు పై నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. అంతేకాక, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, వాహనాలకు పెండింగ్ చలాన్లను చెల్లించాల్సిన అవసరం ఉందని కూడా సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మహేందర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# సిట్ విచారణ పేరుతో కెసిఆర్ కు నోటీసులు ఇవ్వటంపై భగ్గుమన్న బిఆర్ఎస్

జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ

పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సిట్ విచారణ పేరుతో కెసిఆర్ కు నోటీసులు ఇవ్వటంపై నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కి సిట్ నోటీసులు పంపించడం ఆయనను అవమానించినట్లనని,ఆయన ఇంటికి నోటీసులు అతికించడం విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేయడాన్ని నిరసనగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో 1500 బైక్ లపై ర్యాలీతో నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి నిజామాబాద్ అర్బన్ మాజీ గణేష్ బిగాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఎల్లమ్మ గుట్ట చౌరస్తా నుండి నిఖిల్ సాయి చౌరస్తా, పూలంగ్ మీదుగా రాజ రాజేంద్ర చౌరస్తా, గాంధీ చౌక్, పాత కలెక్టరేట్ మీదుగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకు నల్ల జెండాలు, బిఆర్ఎస్ జండాలతో ర్యాలీగా నిరసన తెలిపారు. ఎల్లమ్మ గుట్ట చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు సిద్ధం చేసిన దిష్టిబొమ్మను పోలీసులు లాక్కొని పోలీస్ వ్యాన్ లో వేశారు. దీంతో పోలీసులకు బిఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట జరగగా పలువురు బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ చేసిన నాయకులను, కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, గణేష్ బిగాల కలిసి నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి కార్యకర్తలకు అండగా మేమున్నామంటూ ధైర్యం చెప్పారు.

# కెసిఆర్ ని టచ్ చేస్తే అగ్నిగుండమే

రేవంత్ రెడ్డికి కెసిఆర్ ఉసురు తాకుతుంది

నీ బావమరిది నీ కుటుంబ సభ్యుల స్కామ్ ల నుంచి

తప్పించుకునేందుకే ఈ డ్రామాలు

మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి?



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ని సిట్ విచారణ కోసం పిలవడం దురదృష్టకరమని, కేసీఆర్ ను టచ్ చేస్తే అగ్నిగుండమేనని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాలతో కలిసి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. కేసీఆర్ కు విచారణకు ఎందుకు పిలిచారని ప్రశ్నించడం లేదని కానీ పిలిచిన విధానాన్ని తప్పుపడుతున్నామన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆయన బామ్మర్ది చేస్తున్న బొగ్గు స్కాం కేసుల గురించి మాట్లాడితే ప్రశ్నించిన వారిపై కేసులు పెడతారా అని ప్రశ్నించారు. కేటీఆర్, హరీష్ రావు పై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తే భయపడతారని అనుకుంటున్నారేమో కానీ బిఆర్ఎస్ నాయకులు ఎవ్వరు భయపడరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని నిరసన చేసుకునే హక్కు మాకు లేదా అని ప్రశ్నించినప్పుడు మీరు ఇప్పుడు చేసే పని ఏంటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బావమరిది, వారి కుటుంబ సభ్యులు చేస్తున్నస్కామ్ ల గురించి మాట్లాడినందుకు కేసులు విచారణ పేరుతో పిలుస్తున్నారని ఆరోపించారు. టెలిఫోన్ ట్యాపింగ్ మీ గురువు చంద్రబాబు నాయుడు చేయలేదా నీ గుండె మీద చేయి వేసుకొని చెప్పు,?వైయస్ రాజశేఖర్ రెడ్డి మన్మోహన్ సింగ్ లు టాపింగ్ చేయలేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర, దేశ రక్షణ కోసమే సెక్యూరిటీలో భాగంగా ఫోన్ టాపరింగ్ జరుగుతుంది దానికి మంత్రులకు ముఖ్యమంత్రికి సంబంధం ఉండదని, నీ ప్రభుత్వం ప్రస్తుతం ఫోన్ ట్యాంపరింగ్ చేయడం లేదా అని ప్రశ్నించారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసులతో టచ్ లోనే ఉన్నారని, ఆయన ఎర్రబెల్లి వ్యవసాయ క్షేత్రంలో ఉండి విచారణకు నేను వస్తానని చెప్పినా కూడా ఇంటికి నోటీసులు అతికించి అగౌరవపరచడం ఎంతవరకు సమంజసమన్నారు. తెలంగాణ సాధించిన వ్యక్తి పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా ఉంచిన వ్యక్తిని అగర్వ పరుస్తారా అన్నారు. నిరసన వ్యక్తం చేస్తే దిష్టిబొమ్మ ఎత్తుకెళ్లిన పోలీసులు నల్ల జెండాలను పోగేసి నిప్పు అంటించే లోపే కార్యకర్తలను అరెస్టు చేశారన్నారు ప్రజలు నిన్ను నమ్మి ఓట్లు వేస్తే మీరు చేసింది ఏమీ లేదుని ఆరు గ్యారంటీ ల పేరుతో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన మీరు ఏమి చేయలేకపోయారని విమర్శించారు.మీరు ఎన్ని కేసులు పెడితే అంత బిఆర్ఎస్ బలపడుతుంది. ఒక్క పిలుపుకే వేలాదిమంది కార్యకర్తలు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికైనా నీ రేవంత్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతుబంధు, రైతు బీమా,మహాలక్ష్మి పథకం, మహిళలకు స్కూటీలుఇవన్నీ ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, దండు శేఖర్, జగత్ రెడ్డి, పార్టీ లీగల్ సెల్ మధు సూదన్, పులి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# 5వ వార్డు కౌన్సిలర్ గా ఆశీర్వదించండి







కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

5వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తా

5వ వార్డు బిజెపి పార్టీ

కౌన్సిలర్ అభ్యర్థి వి స్రవంతి శ్యామ్ రెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** 5వ వార్డు కౌన్సిలర్ గా మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వి స్రవంతి శ్యామ్ రెడ్డి వార్డు ప్రజలను అభ్యర్థించారు. ఆదివారం 5వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వి స్రవంతి శ్యామ్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఐదో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎల్లప్పుడూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకురాలిగా పనిచేస్తానని ఆమె అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు ప్రజలు బిజెపి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై నోటీసులు రాజకీయ కక్ష



పాలనలో ఫెయిల్..కక్ష రాజకీయాల్లో బిజీ కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ప్రభుత్వ దాడి.



**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు చర్యేనని బీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజారామ్, మాజీ నెట్‌క్యాప్ డైరెక్టర్ చిలుకూరి భూమన్న, జిల్లా గొర్ల సహకార సంఘం అధ్యక్షుడు సాయి చైతన్య తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తన పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతోందని విమర్శించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి చేసినట్లేనని, దీనిని బీఆర్ఎస్ పార్టీతో పాటు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ సహించబోరని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల నాయకులు జాదవ్ శుభాష్, మాజీ సర్పంచులు కవిందర్, లక్ష్మణ్, విద్యాసాగర్, రాజు, అనిల్, అర్జున్ తదితర నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిగురుమామిడి లోసీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**అక్షర విజేత: చిగురుమామిడి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకంగా సిట్ విచారణకు హాజరుకావాలని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిబంధనలకు విరుద్ధంగా పిలిచి అవమానపరిచినందుకు నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై సీఎం రేవంత్ రెడ్డి 420 హామీలతో గద్దెనెక్కి రైతుబంధు, మహాలక్ష్మి, కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం మర్చిపోయి ఎలక్షన్స్ రాగానే ప్రతిపక్ష నాయకులను సిట్ విచారణ పేరుతో పిలిచి ప్రతిపక్ష పార్టీ నాయకులపై చూపే శ్రద్ధ డెవలప్మెంట్ పై చూడాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ,మండల పార్టీ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ సన్నిల్లా వెంకటేశం,సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్,ఓంటల కిషన్ రెడ్డి ,బోయిని రమేష్ ,ఉప సర్పంచ్లు కాశ బోయిన విజయలక్ష్మి రాజు, మెడబోయిన రాజు ,మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజి రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాష ,గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లి వేణు , వార్డ్ సభ్యులు పెనుకుల శ్రీనివాస్,చెరుకు సమ్మయ్య,ఆగయ్య, నాయకులు చెరుకు సంజీవ్,పెనుకుల శ్రీనివాస్, కనగండ్ల కొమురయ్య ,పెనుకుల కిరణ్,దావ శ్రీనివాస్, అజయ్ ,గోపగోని శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్‌పై సిట్ నోటీసులు రాజకీయ కక్షసాధింపేఉద్యమ నాయకుడిని నోటీసులతో కట్టడి చేయలేరు

తెలంగాణ సాధన చరిత్రను విచారణలతో తుడిచేయలేరు

కక్షసాధింపు రాజకీయాలకు ప్రజలే సమాధానం

కేసీఆర్ తెలంగాణ గుండెల్లో చిరస్థాయి నాయకుడు

మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కి సిట్ నోటీసులు జారీ చేయడాన్ని మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు.ఇది విచారణ పేరుతో సాగుతున్న రాజకీయ కక్షసాధింపు చర్యగా ఆయన అభివర్ణించారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ. కేసీఆర్ సచ్చుడో-- తెలంగాణ వచ్చుడో అనే అచంచల సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. సాధించిన తెలంగాణను పదేళ్ల పాలనలో దేశానికే కాదు ప్రపంచానికీ చాటి చెప్పిన దూరదృష్టి గల నాయకుడని అన్నారు. సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ, రైతుబంధు,రైతు బీమా, దళితబంధు వంటి పథకాల ద్వారా సబ్బండ వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన విజనరీ నాయకుడిపై ఇప్పుడు విచారణల పేరుతో నోటీసులు ఇవ్వడం దురుద్దేశపూరిత రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తమ పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేసీఆర్‌పై కక్షసాధింపు రాజకీయాలకు దిగుతోందని మండిపడ్డారు. ఇది విచారణ కాదు. ప్రతీకారం. ఇది న్యాయం కాదు. రాజకీయ దురుద్దేశం అని స్పష్టం చేశారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని, నోటీసులతో గానీ బెదిరింపులతో గానీ తెలంగాణ చరిత్రను చెరిపేయలేరని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించే ప్రతి ప్రయత్నానికీ ప్రజలే తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయాలు సాధిస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

# బీసీ హాస్టల్ విద్యార్థుల పై చిన్న చూపు ఎందుకు







**కాంపౌండ్ వాల్ కూలిపోయిన పట్టించుకోని అధికారులు**

**ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్**

**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:** వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ వర్షాకాల సమయంలో కూలిపోయింది కాని అధికారుల దృష్టికి పోయినా కానీ ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని....... భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బీసీ హాస్టల్లో కాంపౌండ్ వాల్, పడిపోయిన అధికారుల దృష్టిలో ఉన్న కానీ అధికారులు నిమ్మకు నేర్పినట్టు చూస్తున్నారు తప్ప విద్యార్థుల బాగు కూడా చూడటం లేదన్నారు హాస్టల్ భవనం చిదల వ్యవస్థ కు చేరింది బిల్డింగ్ పై పెచ్చులు విద్యార్థుల మీద పడుతున్నాయి అని విద్యార్థులు అధికారులకు తెలియజేసిన గాని అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లాకు పంచాయతీ శాఖ మంత్రి సీతక్క ఉన్నాగాని ఇప్పటివరకు విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పడిన పరిస్థితి కూడా కనపడుతుంది అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్లో విచారణ జరిపి విద్యార్థులకు ఏమేమి అవసరం పడతాయో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు

# మరిపెడలో బి ఆర్ ఎస్ నాయకులు భారీ బైక్ ర్యాలీతో నిరసన







**సిట్ విచారణ తో కేసీఆర్ ను పిలవడంతో నిరసనగా**

**భారీ బైక్ ర్యాలీతో శాంతియుత నిరసన ర్యాలీ**

**రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం**

**బిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం**

**మరిపెడ మున్సిపాలిటీలో ఓట్లు అడిగే హక్కు మాకే ఉంది**

**ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు పంపిణీ**

**మాజీ మంత్రి రెడ్యానాయక్, ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి , మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**

**మరిపెడ అక్షర విజేత :-** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారంటూ నేడు రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు భారీ బైక్ ర్యాలీని,నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన ర్యాలీని తీసి నిరసన తెలియజేసిన డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి రాకేష్ రెడ్డి తో కలిసి మరిపెడ పట్టణ కేంద్రం లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధకుడు తెలంగాణ స్వాప్నికుడు కేసీఆర్ కి రేవంత్ రెడ్డి ప్రభుత్వం,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము కుట్టపూరితంగా నోటీసు పంపించి విచారణ పేరుమీద అవమానాలకు గురి చేసింది అన్నారు,కుంభకోణాల్లో మునిగిపోయిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వాటి నుంచి తప్పించుకునేందుకు రోజురోజుకు కొత్త కొత్త నాటకాలకు తెరలేపుతోంది అన్నారు,కాంగ్రెస్ పార్టీ కుట్రపూర్వతంగా కెసిఆర్ కి నోటీసు పంపించి తెలంగాణ ప్రజలకు రోజుకో సినిమా చూపిస్తున్నారు,ఒక్క హామీ నెరవేర్చలేని వాళ్ళు మున్సిపల్ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తాం అని తెలిపారు,కాంగ్రెస్ పార్టీ రాజకీయాలని మలినం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి.ఇవ్వాళ నల్ల బ్యాడ్జి లతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపడం జరిగింది,కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను కోర్టు స్వయంగా విచారణకు ఆదేశించినప్పటికీ, ఆ విచారణను ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ నాయకులు వెనక్కి తగ్గడం ప్రజలకు అన్నీ అర్థమవుతున్న విషయమే అన్నారు,నిజాలు బయటకు వస్తాయన్న భయంతోనే విచారణకు దూరంగా ఉండే ప్రయత్నం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ స్పష్టంగా భావిస్తోంది అన్నారు,అర్ధరాత్రి వేళల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, కార్యకర్తలను బెదిరించడం వంటి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు,ఈ తరహా భయభ్రాంతుల రాజకీయాలకు బిఆర్ఎస్ పార్టీ భయపడేది లేదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేస్తున్నాము. మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు స్థిరమైన పాలన, అభివృద్ధి, సంక్షేమం తప్పకుండా అందుతుందని మరోసారి స్పష్టం చేసారు,ప్రజలే మా బలం, ప్రజలే మా ఆశ్రయం అన్న నమ్మకంతో ముందుకు సాగుతున్నాము అన్నారు,కాంగ్రెస్ పార్టీని జరుగుతున్నటువంటి మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కేసీఆర్ గౌరవాన్ని నిలబెట్టాలని మరిపెడ మున్సిపాలిటీ ప్రజలను కోరుతున్నాను అన్నారు, ఇల్లు, ఇల్లు తిరిగి బాకీ కార్డు పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను ఓటర్లకు ప్రజలకు తెలియజేయాలని తెలిపారు మున్సిపాలిటీ ఎన్నికలలో 15 వార్డులకు గాను 15 వార్డులను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవాలని మరిపెడ గడ్డపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు నాయకులకు అభ్యర్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, సీనియర్ నాయకులు రామడుగు అచ్యుతరావు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వరరావు,మాజీ ఎంపీపీ గడ్డం వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ రవీందర్,గుగులోత్ రాంబాబు,సీనియర్ నాయకులు గాదె అశోక్ రెడ్డి,సర్పంచ్ అయుబ్ పాషా,కేసముద్రం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాంపల్లి రవి గౌడ్, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు అజ్మీరా రెడ్డి,గంధసిరి కృష్ణ,మాజీ సర్పంచ్ రాంపెల్లి అబ్బయ్య గౌడ్,మాజీ సర్పంచ్ దుస్సా నర్సయ్య,బోడ భాస్కర్,కొమ్ము చెంద్రశేఖర్,మాజీ ఎంపీటీసీ కొమ్ము నరేష్,గోల్కొండ వెంకన్న, పేపర్ శ్రీనివాస్,పులుసు చిరంజీవి,మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీ లు,మాజీ కౌన్సిలర్లు, బిఆర్ స్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధికార లాంఛనాలతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య అంత్యక్రియలు













**శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, పోచారం, ఎక్సైజ్ శాఖ కార్యదర్శి, కలెక్టర్, సీ.పీ**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ కానిస్టేబుల్ కుమారి గాజుల సౌమ్య(24) అంత్యక్రియలను ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార లాంఛనాలతో ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన సౌమ్య పార్థివదేహం ఆదివారం సాయంత్రం 4.00 గంటల సమయానికి ఆమె స్వస్థలమైన నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రానికి చేరుకుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఖురేషి, డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సౌమ్య మృత దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా కల్పించారు. విధి నిర్వహణలో సౌమ్య కనబర్చిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమని శ్లాఘించారు. ఎంతో భవిష్యత్తు కలిగిన సౌమ్య చిన్న వయసులో అసువులు బాసిందని, ఈ సంఘటన యావత్ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. వీర మరణం పొందిన సౌమ్య బలిదానం వృధా కానివ్వమని, ఆమె మృతికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్ గ్రేషియా అందించడంతో పాటు, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుందని ప్రకటించారు. అదేవిధంగా ఆమె కుటుంబానికి పూర్తి జీతభత్యాలతో కూడిన పెన్షన్ అందిస్తామన్నారు. భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని, ఎక్సైజ్ సిబ్బందికి కూడా ఆయుధాలు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. విధి నిర్వహణలో ఉన్న వారిపై భవిష్యత్తులో ఎవరు కూడా ఈ తరహా దాడులు చేసేందుకు భయపడేలా అవసరమైతే మరింత కఠిన చట్టాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. యువతను నిర్వీర్యం చేసే గంజాయి వంటి మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను రాష్ట్ర పొలిమేరల వరకు తరిమికొట్టేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, ఇందులో భాగంగానే గంజాయి స్మగ్లర్లను పట్టుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం ఆవేదన కలిగించిందని అన్నారు. కాగా, పోలీసు లాంఛనాలతో సౌమ్యకు తుది వీడ్కోలు పలుకగా, ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు సౌమ్య అమర్ హై అని దారి పొడుగునా నినాదాలు చేస్తూ విషణ్ణవదనాలతో అంతిమ యాత్రలో పాల్గొన్నారు. సౌమ్య మృతితో మోస్రా గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# బిఆర్ఎస్ బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరిక..ఎమ్మెల్యే



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** ఆదివారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ బిజెపి నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు .అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో పాత కొత్త తేడా లేకుండా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తూ,పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ 22 వ వార్డు ఉపాధ్యక్షులు సాదు సురేష్, సాధు శంకర్, మడికొండ వంశీ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్, ఎండి హైమద్, రాజ్ కుమార్,రమేష్ బిజెపి మైనారిటీ నాయకులు ఎండి సిరాజ్ , రావుల చిన్ని, బోయిన తిరుపతి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# టేక్మాల్ లో హాటరీర హాటరీరీగా కుస్తీ పోటీలు





**అక్షరవిజేత,టేక్మాల్ :** మెదక్ జిల్లాఅందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామం తుంబురీశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా అదివారం గ్రామ సర్పంచ్, నిరుడి దాస్, ఉప సర్పంచ్, ఎంపీ సుధాకర్, ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. కోబ్బరికాయ కుస్తీతో మొదలుకొని 5 తులాల వెండి కడేం కుస్తి వరకూ అంగరంగా వైనవంగ కుస్తీ పోటీలు జరిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మల్లయోదులు కుస్తీ పట్టడం జరిగింది. ఈ కుస్తీ పోటీలకు మహారాష్ట్ర కర్ణాటక నాందేడ్ నిజామాబాద్ జహీరాబాద్ మెదక్ తో పాటు వివిధ ప్రాంతాల నుంచి మల్లాయోధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చివరి కుస్తీ మహారాష్ట్ర దేగ్లూర్ కు చెందిన ఓంకార్ కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం అంతపుర్ గ్రామానికి కు చెందిన గంగాధర్ మల్లయోధుల కుస్తీ హటరీరా హటరీరుగా కొనసాగింది. చివరకు అంతపురంకు చెందిన గంగాధర్ పైల్వాన్ కుస్తీ గెలుపొందాడు. గెలుపొందిన కుస్తీ పైల్వాన్ కు సర్పంచ్ నిరుడి దాస్, ఉప సర్పంచ్, ఎంపీ సుధాకర్ చేతుల మీదుగా పూల మాల వేసి 5 తులాల వెండి కడెం బహూకరించాడు. ఆనంతరం తుంబురీశ్వర స్వామి దర్శించుకుని దివెనలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్లు శ్రీహరి, దేవసాయం, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు, ప్రవీణ్ పటేల్, వెంకట్,గ్రామ పెద్దలు, రాఘవేంద్రర్, రాములు,నర్సింలు, కృష్ణ మూర్తి, రమేష్, రాజు, ముత్యం, మల్లేశం,శ్రీరాములు, రామకృష్ణ, వివిధ గ్రామాల ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సామాన్య మధ్య తరగతి ప్రజలకు అనుకూలమైన కేంద్ర బడ్జెట్

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూరుతుందని ముఖ్యంగా పేద ,మధ్య తరగతి ప్రజలకు ఈ బడ్జెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. రైతులకు, అలాగే రోజువారి పనులు చేసుకునే వారికి ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగదాయకమన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ తో దేశం మరికొన్ని రోజుల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ప్రపంచంలోనే అన్ని దేశాలకు మార్గదర్శకంగా నిలిచి ప్రపంచ దేశాల సరసన నిలబడడం ఖాయమన్నారు. భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడుకి ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల ఉపయోగం చేకూరుతుందన్నారు. ఇప్పటివరకు ఏ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టని విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచనలతో ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్ ను రూపొందించారని ఎమ్మెల్యే కొనియాడారు. బడ్జెట్ పై ప్రతిపక్షాలు చేస్తున్న కల్పితాలను ప్రజలు నమ్మకూడదని ఈ బడ్జెట్ కేవలం దేశాభివృద్ధి కోసమేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# పిట్లంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**అక్షర విజేత పిట్లం 1 :** మాజీ సీఎం కేసీఆర్కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం పిట్లం అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన నాయకులు.. రాత్రివేళ గేటుకు నోటీసులు అతికించడం కక్ష సాధింపు చర్యేనని మండిపడ్డారు. రాష్ట్రంలో నడుస్తోంది 'సర్కారా సర్కసా' అంటూ నినాదాలు చేశారు. అక్రమ కేసులు ఆపి, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# ఇటిక్యాల గుట్ట శ్రీవెంకటేశ్వరస్వామి జాతర మహోత్సవం







**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామశివారులోని అట వి ప్రాంతంగుట్టలో స్వయంభువుగావెలసిన గుట్ట శ్రీ వెంకటేశ్వరస్వామి జాతర మహోత్సవము ఆదివారం రోజునఅంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమి రోజున గ్రామస్తులు మంగళ వాయిద్యాలతో గోవిందా! గోవిందా! అంటూ భక్తులు స్వామివారి నామసంకీర్తన, భజనలతో గుట్టపైకి వెళ్లి అభిషేకం,అర్చన,అష్టోత్తర శతనామావళి పటిస్తూ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించి జాతర కార్యక్రమాన్ని జరిపిస్తారు. శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవానికి మండల నలుమూలల నుండి మరియురేగుంట,సాతారం, రామారావు పల్లె, గుండంపల్లి ,గ్రామాలనుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని చిన్నలు పెద్దలు వృద్ధులు గుట్ట పైకి కాలినడకన వెళ్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు నిర్వహించిన అన్నప్రసాదవితరణ కార్యక్రమంలోభక్తులు స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ జాతర కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్, మాజీ సర్పంచ్లు మరిపెల్లి నారాయణ గౌడ్, సామల్ల లావణ్య వేణు,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు మోర హనుమాన్లు, ఏనుగు మల్లారెడ్డి, కాటిపెల్లి గంగారెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, మిట్టపల్లి రాంరెడ్డి, మగ్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, కొప్పెల మైపతి రెడ్డి, పుట్టుకం రాజారెడ్డి, ఓరగంటి లక్ష్మణ్, నాగిరెడ్డి నర్సారెడ్డి, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈత కల్లు తాగిన చిలకమ్మ...




**అక్షరవిజేత మామడ :** ఇంకా వేసవికాలం రాకముందే పశుపక్ష్యాదులు నీటికోసం కల్లును సైతం అమృతంలా తాగుతున్నాయి. ఆదివారం రోజు పొన్కల్ ఈతవనం లో రామ చిలుకలు ఈతకల్లు తాగుతూ కెమెరా కంటికి చిక్కాయి. రామచిలుకలు కల్లు తాగుతూ స్థానికులను ఆశ్చర్య పరిచాయి. ఎంచక్కా కల్లు గీసే బెరడు పై వాలి వాటి ముక్కుతో పొడిచి కల్లుతో దాహాన్ని తీర్చుకుంటున్నాయి. కల్లు తాగడానికి వస్తున్న జనాలు ఈత చెట్టు పై వాలి కల్లు రుచి చూస్తున్న చిలకమ్మలను చూసి ఒకింత ఆశ్చర్యానికి లోని తమ మొబైల్ కెమెరాల్లో బంధించారు.

# కోటగుళ్లలో మల్లాపూర్ ఎస్ఐ దంపతుల పూజలు



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం జగిత్యాల జిల్లా మల్లాపూర్ ఎస్ఐ అరుకాల అనిల్ సంధ్య దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# సంత నిధులతో బోరు వేయించిన 8 వ వార్డ్ నెంబర్ ఏర్పుల సరిత గణేష్




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల పరిధిలోని మాన్సన్ పల్లి గ్రామం 8వ వార్డ్ లో సొంత నిధులతో బోర్ వేయించిన వార్డ్ మెంబర్ ఏర్పుల సరితగణేష్, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చిన సరిత గణేష్, తన సొంత నిధులతో బోరు వేయడం జరిగింది. దాదాపు 250 అడుగుల లోతులో 3 ఇంచుల వరకు వాటర్ రావడంతో 8వ వార్డ్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు , వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. ఏర్పుల గణేష్, దూల రాజు, సంగం యాదయ్య, ఏర్పుల జంగయ్య, సంఘం ఇస్తారు, ఎద్దు లక్ష్మణ్, కొండాని గణేష్, ఏర్పుల మైసయ్య, తదితరులు పాల్గొన్నారు,

# పాములపర్తి లో గులాబీ అధినేత కేసిఆర్ కారుపై పూల వర్షం

### పెద్ద ఎత్తున ఎల్లమ్మ గుడి వద్దకు చేరుకున్న బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు




**అక్షర విజేత గజ్వేల్ :** సీట్ విచారణకు హాజరయ్యేందుకు బయలుదేరిన కేసీఆర్ కు సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం రోజు మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎల్లమ్మ గుడి వద్దకు చేరుకుని కెసిఆర్ కు మద్దతు తెలిపారు.జై కెసిఆర్ జై తెలంగాణ జై జై కెసిఆర్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ములుగు జహంగీర్ పాల్గొన్నారు.గులాబి అధినేత కారుపై పూల వర్షం కురిపించి కేసీఆర్ కు స్వాగతం పలికారు.కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,సీనియర్ నాయకుడు బబ్బూరి రాందాస్ గౌడ్,సీనియర్ నాయకులు బేతి నరేందర్ రెడ్డి,తలకొక్కుల రాములు,పోచయ్య గౌడ్,చెక్కల రాములు,ఆంజనేయులు,తాండ శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి రాజేష్ గౌడ్,సిలివేరి శ్రీనివాస్ గౌడ్,స్వామి గౌడ్,దుర్గాప్రసాద్ గౌడ్, నర్సింగరావు,రవి,మధుసూదన్ రెడ్డి,అజయ్ పటేల్,వార్డు సభ్యులు చిన్న బోయిన మల్లేశం,మ్యాకాల శ్రీనివాస్,దండు కరుణాకర్,దేగల ప్రభాకర్,నిరుడి రాజు,చెక్కల స్వామి,తాడూరి లక్ష్మణ్,కొండనోళ్ళ కర్ణాకర్,వెంకటేష్, లక్ష్మణ్,చంద్రశేఖర్, మురళి, పాములపర్తి కరుణాకర్,మదన్ గౌడ్,మహేశ్,దుర్గేష్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లాపూర్ లో బీఆర్ఎస్ నేతల ధర్నా

### సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం




**అక్షరవిజేత,పాపన్నపేట :** సిట్ విచారణ పేరిట మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటని, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమేనని పాపన్నపేట మండలం ఎల్లాపూర్ బిఆర్ఎస్ నాయకులు పుట్టి సిద్దయ్య, అజయ్ కుమార్ లు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఎల్లాపూర్ రోడ్డుపై బిఆర్ఎస్ నాయకులు బైఠాయించి సీఎం దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించినందుకు, ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేయని ప్రభుత్వంపై సిట్ విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్టి సిద్దయ్య,మండల యూత్ నాయకులు అజయ్ కుమార్ గౌడ్, మండల నాయకులు నిరుడి సత్యం, తాడేపు మహిపాల్, ఎల్లాపూర్ నాయకులు పట్నం శ్రీనివాస్, రమేష్, అమృతి, జైపాల్, గొల్ల శ్రీనివాస్, పుట్టి రవి, కిషన్, శ్రీనివాస్,నిరుడి రవి, నర్సిములు, అఖిల్, మాలేషం, సురేష్, కిష్టయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిట్ విచారణకు భారీ కాన్వాయ్ తో బయలుదేరి వెళ్లిన కేసీఆర్

### కెసిఆర్ కాన్వాయ్ పై పూలు జల్లి అభిమానాన్ని చాటుకున్న కార్యకర్తలు

### గులాబీ అధినేత కెసిఆర్ కు భారీ జననిరాజనం




**అక్షర విజేత గజ్వేల్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరు కావడానికి ఎర్రవల్లి ఫామ్హౌస్ నుండి హైదరాబాదులోని నందినగర్ నివాసానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలతో బయలుదేరి వెళ్లారు. ఆదివారం రోజు ఉదయాన్నే కెసిఆర్ కు సంఘీభావం తెలుపుతూ పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తన వ్యవసాయ క్షేత్రానికి చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముందుగా ఫామ్ హౌస్ లో చిన్ననాటి మిత్రుడైన జహంగీర్ కేసీఆర్ కు దట్టికట్టిన అనంతరం కెసిఆర్ బయలుదేరారు, గేటు బయట ఉన్న వివిధ గ్రామాల కార్యకర్తలు, ఎర్రవల్లి నివాసులు గుమ్మడికాయతో దిష్టి తీసి కెసిఆర్ ను ఫామ్ హౌస్ బయటకు ఆహ్వానించారు. ఎర్రవల్లి నుండి దారి పొడవునా వందలాది మంది కేసీఆర్ కు మద్దతుగా నిలుస్తూ కేసీఆర్ కాన్వాయ్ పై పూలు జల్లి తన అభిమానాన్ని చాటుకున్నారు. దారి పొడవునా నిలబడి అభివాదం చేస్తూ సంఘీభావం ప్రకటిస్తున్న అభిమానులను, పార్టీ నాయకులను గులాబీ అధినేత కేసిఆర్ అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఎర్రవల్లి నుండి హైదరాబాద్ వరకు దారి పొడవునా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ వేధింపులపై నినాదిస్తూ వివిధ గ్రామాలలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన కార్యక్రమాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్ మహమ్మద్,మర్కూక్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ బెండ మధు, దేవి రవీందర్ ఎర్రవల్లి సర్పంచ్ కవిత రాంమోహన్ రెడ్డి,మండల సర్పంచ్ లు కమ్మరి బాలరాజ్, చింతకాయల స్వామి, నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందని ద్రాక్షలా కేంద్ర బడ్జెట్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

### వేతన జీవులకు లభించని ఆదాయ పన్ను ఊరట

### తెలంగాణ రాష్ట్ర అవసరాలకు చోటు దక్కని కేంద్రబడ్జెట్



**అక్షర విజేత మహేశ్వరం :** కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా..నిర్మలమ్మ పద్దు యువత, మహిళలు, సాగు రంగాలను పట్టించుకోని కేంద్రం ఎలక్ట్రిక్ వాహనాలు, ఉపాధి హామీని గాలికొదిలేసిన మోడీ సర్కార్ రోజువారీగా చిన్న ఉద్యోగాలు చేసే మధ్యతరగతి ప్రజలు ఆదాయపన్నుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అవన్నీ అడిఆశలు అయ్యాయని మండిపడ్డారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఐటీ రిటర్న్ ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా మార్పులు చేస్తారని వేతన జీవులు ఆశపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వీబీ జీరామ్ జీకి భారీగా నిధులు కేటాయిస్తారని భావించామని తెలిపారు. కనీసం పేదలకు రోజువారీ కూలీలను సైతం పెంచలేదని. రాష్ట్రాలపై పెనుభారం మోపారని కిచ్చెన్న తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థలకు మేలు చేసేలా.. హైటెక్ బడ్జెట్ తప్పా... పేదల సంక్షేమానికి ఏమాత్రం బడ్జెట్ లో సరైన కేటాయింపులు చేయలేదని విమర్శించారు. తెలంగాణకు రైల్వే లైన్లు, కోచ్ ఫ్యాక్టరీ, విమానాశ్రయాల అభివృద్ధి, భారత్ ఫ్యూచర్ సిటీ, మెట్రో కారిడార్, నిరుద్యోగం రూపు మాపేందుకు, ఉద్యోగ, ఉపాధి మార్గాలు, కొత్త జాతీయ రహదారులకు బడ్జెట్ లో ఏమాత్రం కేటాయింపులు లేకపోవటం కాంగ్రెస్ ప్రభుత్వంపై వివక్ష చూపిందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పై కిచ్చెన్నగారు మండిపడ్డారు. యువత, మహిళ సంస్కరణలను ఎన్డీఏ ప్రభుత్వం విస్మరించిందని లక్ష్మారెడ్డి ఆరోపించారు. తెలుగింటి ఆడపడుచు...9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టినా అంకెల గారడీ తప్పా... పేద, మధ్య తరగతి, రైతు, మహిళలకు ఒరిగింది ఏమీ లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా కేంద్రబడ్జెట్ లో ఎలాంటి చర్యలు తీసుకోలేదని లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి విమర్శించారు.

# రాజకీయ కక్షతోనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పై తప్పుడు కేసులు

### దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్



**అక్షర విజేత, దేవరకొండ :** స్థానిక దేవరకొండ పట్టణంలో రాజకీయ కక్షతోనే బిఆర్ఎస్ అధినేతపై తప్పుడు కేసులు బనాయిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనం ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో ప్రతిపక్షాన్ని భయపెట్టే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం కేసీఆర్ పై సిట్ అధికారుల దర్యాప్తు ప్రభుత్వ దివాలకోరు తనానికి నిదర్శనం బి ఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పై తప్పుడు కేసులు బనాయించి,రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం తెలంగాణ జాతి పిత, కోట్లాదిమంది ప్రజల ఆరాధ్యుడు గౌరవనీయులు కేసీఆర్ పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు నిరసనగా దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో ప్రతిపక్షాన్ని భయపెట్టే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అభిప్రాయపడ్డారు.కేసీఆర్ పై సిట్ అధికారుల దర్యాప్తు ప్రభుత్వ దివాలకోరు తనానికి నిదర్శనం అని ఆయన అన్నారు.కేసీఆర్ ను ఎదుర్కోలేక కాంగ్రెస్ బీజేపీ తోడు దొంగల్లా ఒక్కటై పనికి మాలిన చెత్త ఆరోపణలు చేస్తున్నారు.కెసిఆర్ పై లేని కేసును సృష్టించి ఈ ప్రభుత్వం తమ పబ్బం గడుపు కుంటున్నారు అని ఆయన తెలిపారు.రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే,ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఈ డైవర్షన్ పాలిటిక్స్ అని అన్నారు.ప్రజల తరపున గట్టిగా మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను , మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ ను ఎదుర్కోలేక, ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై అక్రమ కేసులతో దాడి చేయడం ఈ ప్రభుత్వ భయానికి నిదర్శనం అని, చట్టం, న్యాయవ్యవస్థలపై మాకు పూర్తి నమ్మకం గౌరవం ఉందన్నారు.మంత్రులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ నీతిమాలిన పనులకు పాల్పడుతున్నారు.ఇది స్కీముల ప్రభుత్వం కాదు, స్కాముల ప్రభుత్వం ప్రజలు ఎప్పుడో గమనించారు అని,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారు అని ఆయన అన్నారు.కేసీఆర్ పై సిట్ అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారు అని ఆయన అన్నారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మా నాయకులపై లేని కేసులు పెట్టి డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తుంది ఈ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ పాల్వాయి స్రవంతి, నేనావత్ కిషన్ నాయక్, కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, చింతపల్లి సుభాష్,గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్,జర్పుల లోక్య నాయక్,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# నాడు ఉద్యమ ఊపిరి.నేడు ఉనికికే ప్రమాదం!



తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు
కప్పాటి పాండురంగారెడ్డి



'తెలంగాణా వెనుకబాటుకు పాలకుల నిర్లక్ష్యమే కారణం'

**అక్షర విజేత మహేశ్వరం :** ఒకనాటి జ్ఞాపకం నేటి ఆవేదన?నాడు ఉద్యమం నడవాలన్నా, సభలు నిర్వహించాలన్నా, జెండా ఎగరాలన్నా... చివరకు పార్టీ నిలబడాలన్నా నిధులు కావాలి. కానీ, ఆనాడు టిఆర్ఎస్ నాయకుల దగ్గర అక్రమంగా సంపాదించిన ఆస్తులు లేవు, తరతరాలు తిన్నా తరగని సంపదా లేదు.కోటీశ్వరులు అసలే లేరు. ?కేవలం గుండె నిండా తెలంగాణ ఆకాంక్ష తప్ప... చేతిలో పార్టీని నడపడానికి డబ్బులు లేని పరిస్థితి. అడుగడుగునా ఉద్యమాన్ని అడ్డుకునే కుట్రలు, తెలంగాణ ద్రోహుల ఎత్తుగడల నడుమ... నడిసముద్రంలో చుక్కాని లేని నావలా ఉద్యమ ప్రయాణం సాగింది. ఆ కటిక చీకటిలో చిరుదీపంలా పరిష్కారాలను వెతుక్కుంటూ పార్టీ నాయకులం ముందుకెళ్లాం. 2002 జ్ఞాపకం 2002లో నేను టీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయం అది. పార్టీని నడిపించడానికి, ఉద్యమాన్ని బతికించడానికి... "తెలంగాణ రావాలి-కావాలి" అని కోరుకునే సానుభూతిపరుల వద్ద పార్టీ ఆదేశం మేరకు కూలిపని చేసి, వారు ఉదారంగా ఇచ్చిన డబ్బులతో నిధులు సమకూర్చాం. నాటి ఉద్యమకారుల చెమట చుక్కలే పునాది రాళ్లుగా మారి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టాయి.

**నేటి దుస్థితి**

కానీ, నేడు ఆ త్యాగాలన్నీ అభాసుపాలయ్యాయి. నాడు ఎవరైతే తెలంగాణను అడ్డుకున్నారో, నేడు వారే 1500 కోట్లతో కొన సాగుతున్న పార్టీని, అహంకార,అవినీతి అక్రమార్కులను తమ చేతిలో కీలుబొమ్మగా మార్చుకున్నారు మరి కొందరు పార్టీ లో చేరి. నాడు రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులనే అణచివేయడానికి నేడు ఆ డబ్బు ఒక ఆయుధంగా మారింది. కుట్రలకు, కుతంత్రాలకు అది కేంద్రబిందువు అయ్యింది. నాడు రక్తమోడితే... నేడు డబ్బు ఏరులై పారుతోంది. కానీ ఆత్మ మాత్రం చచ్చిపోతోంది. కప్పాటి పాండురంగారెడ్డి,

# తూతూ మంత్రంగా ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక

### కలుపుగోలు లేకపోతే నిలబడదు ఈ ఎన్నిక...

### ఏలాంటి రాజకీయాలు లేకుండా సమతుల్యంతో అర్హతను బట్టి లిస్టు తయారు చేయాలి..



**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నికలు కేవలం తూతూ మంత్రంగా నిర్వహించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నచ్చిన వ్యక్తులకు ఉన్నత పదవులు, మరికొందరికి డీ పోస్టులు కేటాయించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హత లేని వారికి కూడా కీలక పదవులు అప్పగించడంపై పలువురు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక మరోవైపు, సభ్యులుగా ఎన్నికైన వారి పేర్లు స్పష్టంగా పేర్కొనకుండా పత్రిక ప్రకటన విడుదల చేయడం అనుమానాలకు తావిస్తోంది. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా లేకపోవడంతో పాటు, ముందే నిర్ణయించినట్లుగా గనకరం చేసినట్టు ఈ ఎన్నికలు జరిగాయనే ఊహాగానాలు ప్రచారంలో ఉన్నాయి. ఈ వ్యవహారంపై ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పలువురు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఎన్నికల తీరుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పారదర్శకత లేకుండా జరిగిన ఎన్నికలు సంస్థ విశ్వసనీయతను దెబ్బతీసే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు అని బాధించబడ్డ వ్యక్తి లు ఒక ప్రకటనలో తెలిపారు.

# సోషల్ మీడియాలో గుర్తింపు పొందిన అరకు యువ క్రీడాకారిణికి ఖమ్మం స్వేరో అండ




**అక్షర విజేత ఖమ్మం :** సోషల్ మీడియాలో ప్రసారమైన వీడియోల ద్వారా అరకు ప్రాంతానికి చెందిన యువ క్రీడాకారిణి కొర్ర జీవనతన్య స్వేరో టాలెంట్‌ను గుర్తించిన ఖమ్మం జిల్లా స్వేరో నెట్వర్క్,ఆమె క్రీడా ప్రగతికి ముందడుగు వేసింది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా స్వేరో నెట్వర్క్ అధ్యక్షులు శ్రీకాంత్ స్వేరో ఈరోజు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 10 కిలోమీటర్ల రన్ ఈవెంట్‌లో జీవనతన్య పాల్గొనడానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించారు. ఈ సహకారం వల్ల జీవనతన్యకు తన ప్రతిభను మరింత విస్తృతంగా ప్రదర్శించే అవకాశం లభించిందని ఆమె తండ్రి బాబురావు తెలిపారు.తమ కుమార్తె ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన ఖమ్మం జిల్లా స్వేరో నెట్వర్క్ అధ్యక్షులు శ్రీకాంత్ స్వేరో గారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రాంతీయ యువ క్రీడాకారులకు ఇలాంటి సహకారం భవిష్యత్‌లో మరిన్ని ప్రతిభలను వెలికి తీయడానికి దోహదపడుతుందని స్వేరో నాయకులు అభిప్రాయపడ్డారు.

# కొత్తకోట బీసీ బాలికల హాస్టల్ ఘటనపై సమగ్ర విచారణకు డిమాండ్...

### హాస్టల్ సంక్షేమ అధికారిణిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి -- పి డి ఎస్ యు

### పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందుకూరి పవన్ కుమార్....



**అక్షర విజేత రేవల్లి, వనపర్తి ,ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలోని బీసీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన తీవ్ర ఆందోళన కలిగించేదిగా ఉందని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ (పిడిఎస్యు) జిల్లా కమిటీ ఖండించింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందుకూరి పవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .హాస్టల్‌లో భోజనం చేసిన అనంతరం 18 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురై వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించబడిన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం వారు డిశ్చార్జి అయినప్పటికీ, ఈ ఘటన ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోందని పి డి ఎస్ యు పేర్కొంది. ఈ ఘటనపై ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు ఆస్పత్రిని సందర్శించి విద్యార్థినులతో మాట్లాడినట్టు, హాస్టల్‌ను తనిఖీ చేసినట్టు పత్రికలు వెల్లడించాయి. అన్నం, పప్పు, సాంబారు, కూరగాయలు, బియ్యం నమూనాలు, నిల్వ గదులు, పరిసరాల పరిశుభ్రతను అధికారులు పరిశీలించినట్టు సమాచారం. కేవలం వార్డెన్, వర్కర్లను సస్పెండ్ చేయడం సరిపోదని పి డి ఎస్ యు స్పష్టం చేసింది. ఇది వంటగది లోపం మాత్రమే కాదని, వ్యవస్థాత్మక నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం, బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొంది. ఈ మొత్తం వ్యవహారంపై పర్యవేక్షణ బాధ్యత కలిగిన బీసీ బాలికల హాస్టల్ సంక్షేమ అధికారిణి శ్రీమతి విజయ బానవత్ గారిపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేసి సమగ్ర విచారణ జరపాలని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందుకూరి పవన్ కుమార్ డిమాండ్ చేశారు.

**పి డి ఎస్ యు ప్రధాన డిమాండ్లు:**

కొత్తకోట బీసీ బాలికల హాస్టల్ ఘటనపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. విద్యార్థినుల అస్వస్థతకు గల అసలు కారణాలు, బాధ్యులను గుర్తించాలి. హాస్టల్ నిర్వహణ, ఆహార సరఫరా, నిధుల వినియోగంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన పర్యవేక్షణ అమలు చేయాలి. బీసీ బాలికల హాస్టళ్లు పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలని, వాటిలో నిర్లక్ష్యం వల్ల ప్రాణాలకు ముప్పు ఏర్పడితే సహించబోమని పి డి ఎస్ యు స్పష్టం చేసింది. ఈ ఘటనపై పోలీసులు, జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు కోరింది. ప్రజాహితం, విద్యార్థినుల భద్రత కోసమే ఈ ప్రకటన విడుదల చేస్తున్నామని తెలిపింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్,రాజు సీతారం,రాఘవేందర్,నిఖిల్ పాల్గొన్నారు. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ (పిడిఎస్యు) వనపర్తి జిల్లా కమిటీ

# చైనీస్ డీప్‌సీక్ యాప్ సంచలనం

# అమెరికా కంపెనీలకు ట్రంప్ వార్నింగ్




న్యూయార్క్: డీప్‌సీక్ యాప్.. అమెరికాలో సంచలనం సృష్టిస్తోంది. చైనాకు చెందిన ఆ కొత్త తరహా ఏఐ యాప్.. వారం క్రితమే మార్కెట్లోకి రిలీజైంది. కానీ ఆ యాప్ అమెరికా మార్కెట్‌తో పాటు ప్రపంచదేశాల్లో మార్కెట్లను షేక్ చేస్తున్నది. డీప్‌సీక్ టెక్నాలజీ.. అమెరికా టెక్నాలజీ పరిశ్రమకు మేల్కొలుపులాంటిదని దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. లేజర్ ఫోకస్‌తో కాంపిటీషన్‌పై దృష్టి పెట్టి విజయం సాధించాలని ట్రంప్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన డీప్‌సీక్ యాప్ తన ప్రత్యర్థులను వెనక్కి నెట్టేసింది. చాట్‌జీపీటీని కూడా డీప్‌సీక్ యాప్ వెనక్కి నెట్టేసింది. అమెరికాలో అత్యధిక సంఖ్యలో ఫ్రీగా డౌన్‌లోడ్ చేసిన యాప్‌గా డీప్‌సీక్ నిలిచింది. డీప్‌సీక్ టెక్నాలజీతో.. అమెరికా ఏఐ ఇండస్ట్రీ ఆందోళనకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. తక్కువ ఖర్చుతో తయారైన డీప్‌సీక్ ఏఐ యాప్‌తో.. అమెరికా స్టాక్‌మార్కెట్‌లో ప్రకంపనలు వచ్చాయి. వాల్‌స్ట్రీట్ వణికిపోయింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మేటిగా భావించిన ఎన్విడియా కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయాయి. ఒక్కసారిగా ఆ కంపెనీ 500 బిలియన్ల డాలర్లు కోల్పోయింది. అనేక టెక్నాలజీ కంపెనీల షేర్లు కూడా సోమవారం ట్రేడింగ్‌లో పతనం అయ్యాయి. అయితే ఆ రోజునే తమపై సైబర్ దాడి జరిగినట్లు డీప్‌సీక్ కంపెనీ వెల్లడించింది. తన లేటెస్ట్ మోడల్‌పై డీపీసీక్ ఓ రిపోర్టు రిలీజ్ చేసింది. జానుస్-ప్రో-7బీ మోడల్ .. ఇమేజ్ జనరేషన్‌లో అత్యద్భుతంగా పనిచేస్తుందని పేర్కొన్నది. ప్రత్యర్థులు ఓపెన్‌ఏఐ, స్టెబిలిటీ ఏఐ కన్నా మెరుగ్గా జానుస్ మోడల్ ఉందని డీప్‌సీక్ తెలిపింది. డీప్‌సీక్‌కు చెందిన చాట్‌బాట్ యాప్‌ను జనవరి నెలలో డౌన్‌లోడ్ చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరోవైపు వాట్ ఈజీ డీప్‌సీక్ అని ఇంటర్నెట్‌లో జోరుగా సెర్చ్ జరుగుతోంది. కోట్లాది సంఖ్యలో నెట్ యూజర్లు ఆ యాప్ గురించి అన్వేషిస్తున్నారు. డీప్‌సీక్ హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. చైనాకు చెందిన టిక్‌టాక్ యాప్ తర్వాత మళ్లీ.. డీప్‌సీక్ గురించి ఎక్కువగా చర్చిస్తున్నారు. ప్రస్తుతం చైనాలో కొత్త సంవత్సర వేడుకలు సాగుతున్నాయి. చైనీస్ సోషల్ మీడియాలో ఏఐ, డీప్‌సీక్.. ట్రెండింగ్ టాపిక్‌గా నడుస్తోంది. కొత్త ఇయర్‌కు డీపీసీక్ పెద్ద గిఫ్ట్ అని చైనీయులు భావిస్తున్నారు. ఇప్పటికే అమెరికాలో పాపులర్ అయిన టిక్‌టాక్‌ను మైక్రోసాఫ్ట్ సంస్థ కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నట్లు ట్రంప్ తెలిపారు.

# బీమాకు పన్ను సుస్తీ.. ఈసారి

# బడ్జెట్‌లోనైనా ఊరట లభించేనా?

### ఆరోగ్య బీమా, ఔషధాలపై పన్నుల భారం తగ్గించాలన్న డిమాండ్లు

ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాలు ఈసారి బడ్జెట్‌పై భారీ అంచనాల్నే పెట్టుకున్నాయి. సగటు మనిషి సైతం ఖరీదెక్కిన వైద్య చికిత్సల నుంచి ఉపశమనాన్ని ఆశిస్తున్నాడు. ఈ క్రమంలోనే రాబోయే బడ్జెట్‌లో ఔషధాలపై పన్నులను తగ్గించాలని, ఆరోగ్య బీమాపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)కు సంబంధించి పడుతున్న భారాన్ని కట్టడి చేయాలన్న డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి. దేశంలో ఇప్పటికీ చాలామందికి ఆరోగ్య బీమా లేదన్న విషయాన్ని ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ కూడా గుర్తుచేస్తున్నది. పన్నులకు కోత పెడితే అందరికీ సులువుగా బీమా ప్రయోజనాలు అందుతాయంటున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నారు. నిర్మలా సీతారామన్‌కు ఇది ఎనిమిదో బడ్జెట్ కానుండగా, వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ సర్కారుకు రెండోది. అయితే గత ఏడాది ఎన్నికల నేపథ్యంలో ఈ దఫాకు ఇదే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ కానున్నది.




**ప్రోత్సాహకాలివ్వాలి...**

ప్రజారోగ్య సదుపాయాలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, ప్రైవేట్ రంగానికి ఇతర ప్రోత్సాహకాలను అందిస్తే సామాన్యులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు దక్కుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆరో గ్య సంరక్షణ సేవలపై ఇన్‌పుట్ జీఎస్టీని తగ్గించాలంటున్నారు. ప్రీమియంలతో పోల్చితే వాటి క్లెయింల విలువ ఎక్కువని, కాబట్టి బీమా ఇండస్ట్రీకి ప్రోత్సాహకాలు లభిస్తే బాగుంటుందని చెప్తున్నారు.

**సెక్షన్ 80డీ...**

ఐటీ చట్టంలోని సెక్షన్ 80డీ కింద ప్రస్తుతం వ్యక్తిగత కుటుంబ ఆరోగ్య బీమా కొనుగోలుపై 25,000 వరకు పన్ను మినహాయింపును కోరవచ్చు. ఒకవేళ ట్యాక్స్‌పేయర్ వయసు 60 ఏండ్లు దాటితే ఇది రూ.50,000గా ఉన్నది. అలాగే తల్లిదండ్రుల కోసం తీసుకునే ఆరోగ్య బీమాకూ మరో రూ.25,000 వరకు పన్ను మినహాయింపును అందుకోవచ్చు. వారి వయసు 60 ఏండ్లు దాటితే ఈ ప్రయోజనం రూ.50,000. మొత్తంగా ఆరోగ్య బీమాలకు ఏటా చేసే చెల్లింపుల్లో గరిష్ఠంగా లక్ష రూపాయలదాకా పన్ను మినహాయింపులు తీసుకోవచ్చు. అయితే ద్రవ్యోల్బణం దృష్ట్యా ఎక్కువ ప్రయోజనాలున్న సమగ్ర పాలసీలనే ఇప్పుడు తీసుకోవాల్సి వస్తున్నది. వాటి ప్రీమియంలూ ఎక్కువే. అందుకే ఈసారి బడ్జెట్‌లో ఈ పన్ను మినహాయింపులను ఇంకా పెంచాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కాగా, సెక్షన్ 80డీడీ కింద ట్యాక్స్‌పేయర్స్ తమపై ఆధారపడిన దివ్యాంగుల వైద్య చికిత్సకు చేసే చెల్లింపులకుగాను ఏటా రూ.1.25 లక్షలదాకా పన్ను మినహాయింపును అందుకోవచ్చు. వ్యక్తిగత వైద్య చికిత్స ఖర్చులకూ సెక్షన్ 80డీడీబీ కింద లక్ష రూపాయల వరకు క్లెయిం చేసుకోవచ్చు.

**ఎస్బీఐ నివేదిక..**

ఇక టర్మ్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ, పన్నుల మినహాయింపును ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఎస్బీఐ రిసెర్చ్ చెప్తున్నది. వైద్య పరికరాలపై జీఎస్టీ రేట్లు 5, 12 శాతం మించకుండా నిర్ణయం రావచ్చని తెలుస్తున్నది. ప్రస్తుతం 18 శాతం పడుతున్నది. కాగా, 'టర్మ్/పూర్తి జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ లేదా ఎలాంటి పన్నులు ఉండరాదు' అని ఎస్బీఐ తమ రిపోర్ట్‌లో పేర్కొన్నది. ఎన్‌పీఎస్‌కు వీలుగా పాత/కొత్త పన్ను విధానాల్లో జీవిత, ఆరోగ్య బీమా కోసం ప్రత్యేకంగా పన్ను మినహాయింపు రూ.25,000, 50,000 ఉండాలంటున్నది. ఇదే క్రమంలో ఏపీవై, పీఎం-ఎస్‌వైఎం, పీఎం-కేఎంవై, ఎన్‌పీఎస్-ట్రేడర్లు వంటి అన్ని ప్రభుత్వ స్పాన్సర్డ్ పెన్షన్ స్కీములను ఒకే గొడుగు కిందకు తీసుకురావచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయి.

**పాత పన్ను విధానానికి స్వస్తి?**

ప్రస్తుతం ఆదాయ పన్ను చెల్లింపుదారులకు పాత, కొత్త పన్ను విధానాలు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఐదేండ్ల కిందట కొత్త పన్ను విధానాన్ని పరిచయం చేసిన కేంద్ర ప్రభుత్వం.. ఏటా దాన్ని మరింత ఆకర్షణీయంగా మారుస్తూ రకరకాల ప్రోత్సాహకాలు, మినహాయింపుల్ని ఇస్తున్న సంగతీ విదితమే. ఈ క్రమంలో పాత పన్ను విధానాన్ని పూర్తిగా పట్టించుకోవట్లేదన్నా అతిశయోక్తి కాదు. ఈ నేపథ్యంలో ఈసారి బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి స్వస్తి పలుకనున్నారన్న అంచనాలున్నాయి. దీనివల్ల ఇకపై ఒకే పన్ను విధానం ఉండనున్నది. ఆయా సెక్షన్ల కింద వివిధ రకాల పెట్టుబడులు, పొదుపు, ఖర్చులపై ట్యాక్స్‌పేయర్స్ పాత పన్ను విధానంలో పన్ను మినహాయింపుల్ని క్లెయిం చేసుకోవచ్చు. కానీ కొత్త పన్ను విధానంలో ఇవేవీ ఉండవు. వార్షిక ఆదాయం నిర్ణీత పరిమితి దాటిందంటే ఏ మినహాయింపులకు తావు లేకుండా అందరికీ ఆయా శ్లాబుల ప్రకారం పన్నులు వర్తిస్తాయి. ఈసారి బడ్జెట్‌లో ప్రకటించవచ్చన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయి.



## ట్రంప్ ఎఫెక్ట్.. దేశీయ స్టాక్ మార్కెట్లు క్రాష్

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా నష్టపోయాయి. అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ పరస్పర సుంకాల సమరానికి కాలుదువ్వుతున్నట్లు సంకేతాలు రావడంతో మదుపరులు ఒక్కసారిగా భయాందోళనకు లోనయ్యారు. ఈ క్రమంలోనే అమ్మకాల ఒత్తిడిలోకి జారుకోగా.. అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్, ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ రెండూ పెద్ద ఎత్తున క్షీణించాయి. సెన్సెక్స్ 824.29 పాయింట్లు లేదా 1.08 శాతం కోల్పోయి 76వేల స్థాయికి కింద 75,366.17 వద్ద ముగియగా, నిఫ్టీ 263.05 పాయింట్లు లేదా 1.14 శాతం పడిపోయి 23వేల స్థాయికి దిగువన 22,829.15 వద్ద స్థిరపడింది. దీంతో గత ఏడాది జూన్ నుంచి ఈ స్థాయిల్లోకి సూచీలు క్షీణించడం ఇదే తొలిసారైనట్టైంది. ఒకానొక దశలోనైతే సెన్సెక్స్ 922.87, నిఫ్టీ 305.30 పాయింట్లు పతనమయ్యాయి. 9.28 లక్షల కోట్ల సంపద ఆవిరి... ఈ ఒక్కరోజే బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.9,28,229.09 కోట్లు హరించుకుపోయింది. చివరకు రూ.4,10,23,624.90 కోట్ల వద్ద ఆగింది.

# దివ్యాంగుల హర్షం

### సీఎం..డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



**అక్షర విజేత ఖమ్మం :** దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం త్రీ వీల్స్ మోటార్ వెహికిల్స్ అందించి ఆదుకున్నందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఖమ్మం జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య హర్షం వ్యక్తం చేశారు. 28 డివిజన్ ప్రకాష్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ దివ్యంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య కి ధన్యవాదములు తెలుపుతూ ఖమ్మం జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 28 డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మి వెంకన్న పాల్గొని దివ్యంగుల హార్దిక అభివృద్ధి కొరకు కృషి చేస్తూ, గత ప్రభుత్వం 10 సంత్సరాలలో 64 కోట్లు ఖర్చులు చేస్తే, ఈ ప్రభుత్వం రెండు సంత్సరాలలో 100 కోట్లు ఖర్చు చేసి, శారీరక దివ్యాంగులకు, అంధులకు, బధిరులకు, బ్యాటరీ వీల్ చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్ మెంట్, లాప్ టాప్స్ టాబ్స్ ఉచితంగా పంపిణీ చేస్తూ , ఇద్దరు దివ్యంగులు పెళ్లి చేసుకుంటే కల్యాణ లక్ష్మి తో పాటు అదనం 2 లక్షలు అందజేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యంగుల సెక్రెటరీ తాటికొండ రమేష్, బోనకల్ మండల అధ్యక్షులు షేక్ ముస్తఫా ఉపాధ్యక్షులు భూపతి, ముదిగొండ అధ్యక్షులు నూకపోగు కోటి , జిల్లా నాయకులు షేక్ జానీ , ప్రకాష్ సాంబయ్య, సుధాకర్, రాజు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిట్లం బ్లూ బెల్స్ హై స్కూల్ లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు



**అక్షర విజేత పిట్లం 1 :** కామారెడ్డి జిల్లాపిట్లం మండలంలోని పిట్లం గ్రామంలో బ్లూ బెల్స్ హై స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుమ్మరి శేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సర్పంచ్ కుమ్మరి శేఖర్‌ను ఘనంగా సన్మానించింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, 2001 సంవత్సరం నుండి నిరంతరంగా విద్యారంగానికి సేవలందిస్తూ బ్లూ బెల్స్ హై స్కూల్‌ను విజయవంతంగా నడిపిస్తున్న ప్రధానోపాధ్యాయులు సంజీవ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందించడంలో ఈ విద్యాసంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## గోపాల్పేట ఈదమ్మ జాతర గుడి చుట్టూ మట్టి కొట్టించి చదును చేపించిన సర్పంచ్





**అక్షరం విజేత రేవల్లి, వనపర్తి ,ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాలపేట గ్రామంలోని ఈదమ్మ జాతర పురస్కరించుకొని గుడి చుట్టు పక్కల సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్ గారు మట్టి కొట్టించి చదును చేపించడం జరిగింది. కార్యక్రమంలో వార్డు మెంబర్ వెంకన్న,బాలచంద్రి,మన్యం నాయక్,మేస్త్రి బాబు,శివుడు,శివ, ఆర్టిసి కురుమయ్య,పాషా, జహంగీర్,ఓంకార్, రాజశేఖర్, అశోక్, ఈదమ్మ గడ్డ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోరు వేయించిన 8 వ వార్డ్ నెంబర్ ఏర్పుల సరిత గణేష్





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల పరిధిలోని మాన్సన్ పల్లి గ్రామం 8వ వార్డ్ లో సొంత నిధులతో బోర్ వేయించిన వార్డ్ మెంబర్ ఏర్పుల సరితగణేష్, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చిన సరిత గణేష్, తన సొంత నిధులతో బోరు వేయడం జరిగింది. దాదాపు 250 అడుగుల లోతులో 3 ఇంచుల వరకు వాటర్ రావడంతో 8వ వార్డ్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు , వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. ఏర్పుల గణేష్, దూల రాజు, సంగం యాదయ్య, ఏర్పుల జంగయ్య, సంఘం ఇస్తారు, ఎద్దు లక్ష్మణ్, కొండాని గణేష్, ఏర్పుల మైసయ్య, తదితరులు పాల్గొన్నారు,



# జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా?

**ఈ నేపథ్యంలోనే ఇప్పటికే జాన్వీ దాదాపు పది సినిమాలు చేసింది. కానీ వాటిలో ఏ సినిమాతోనూ జాన్వీ నటిగా తన సత్తా ఏంటో ప్రూవ్ చేసుకోలేకపోయింది.**

బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన అందంతో గ్లామర్ ఇండస్ట్రీలో ఇప్పటికే తనదైన ముద్ర వేసుకున్న జాన్వీ కెరీర్ స్టార్టింగ్ లో పెద్దగా హిట్లు అందుకుంది లేదు. అయినప్పటికీ జాన్వీ గ్లామర్ కారణంతో మంచి ఆఫర్లు అందుకుంటూనే వస్తుంది. గ్లామర్ పాత్రలకే పరిమితమైన జాన్వీ ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి ఈ నేపథ్యంలోనే ఇప్పటికే జాన్వీ దాదాపు పది సినిమాలు చేసింది. కానీ వాటిలో ఏ సినిమాతోనూ జాన్వీ నటిగా తన సత్తా ఏంటో ప్రూవ్ చేసుకోలేకపోయింది. ఇప్పటివరకు జాన్వీ చేసిన ఏ పాత్రా ఆమెలోని టాలెంట్ ను బయటకు తీసుకొచ్చే స్కోప్ ను ఇవ్వలేదు. సౌత్ లో ఎన్టీఆర్ తో చేసిన దేవర లో కూడా జాన్వీ గ్లామర్ కే పరిమితమైంది తప్పింది నటనకు ప్రాధాన్యత లేదు. జాన్వీ ఆశలన్నీ పెద్ది పైనే! దీంతో యాక్టింగ్ పరంగా జాన్వీ ఆడియన్స్ లో ఎలాంటి ఆదరణ అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు జాన్వీ తన ఆశలన్నింటినీ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో చేస్తున్న పెద్దిపై పెట్టుకుంది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్దిలో జాన్వీ హీరోయిన్ గా కనిపించనుండగా, రీసెంట్ గా మూవీ నుంచి రిలీజైన చికిరి సాంగ్ లో ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ చికిరి సాంగ్ తో ఆకట్టుకున్న జాన్వీ అంతేకాదు, పెద్ది మూవీలో జాన్వీ కోసం బుచ్చిబాబు చాలా మంచి పాత్రను రాశారని, పెద్దిలో జాన్వీ క్యారెక్టర్ కథను ముందుకు నడిపే విధంగా ఉంటూనే, ఆ పాత్రకు చాలా వెయిట్ ఉంటుందని అంటున్నారు. ఇప్పటికే చికిరి సాంగ్ మిలియన్ల వ్యూస్ ను అందుకుని చార్ట్‌బస్టర్ గా నిలవగా, చరణ్ డ్యాన్స్ మూమెంట్స్, జాన్వీ గ్లామర్ సాంగ్ ను రిపీట్స్ లో చూసేలా చేస్తున్నాయి. చూస్తుంటే జాన్వీ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బ్రేక్ పెద్ది మూవీతో దక్కేట్టుంది.

# గ్లింప్స్ ఈవెంట్ తోనే రికార్డు కొట్టనున్న మహేష్- జక్కన్న

**అందరూ పాటలకు, ట్రైలర్ కు, ప్రీ రిలీజ్ కు ఈవెంట్ నిర్వహిస్తే.. జక్కన్న ఏకంగా ఇందులో టైటిల్, మహేష్ బాబు ఫస్ట్ లుక్ రివీల్ చేసేందుకే ఈవెంట్ ప్లాన్ చేశారు.**



సోషల్ మీడియాలో ఇప్పుడు చర్చంతా సూపర్ స్టార్ మహేష్- దర్శకధీరుడు రాజమౌళి సినిమాపైనే ఉంది. సినిమా మొదలైనప్పటి నుంచి ఎలాంటి అప్డేట్లు పంచుకోని డైరెక్టర్ జక్కన్న ఈ నెలలో భారీ ఈవెంట్ ప్లాన్ చేయడంతో సినీ ప్రియుల చూపంతా ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ వైపే మళ్లింది. అందులోనూ నిన్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ పోస్టర్ రిలీజ్ చేసి ఇండస్ట్రీ చూపంతా తన వైపునకు తిప్పుకున్నారు. ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి రాజమౌళి తన సినిమాను అందరిలా కాకుండా భిన్నంగా చూపించాలనుకుంటారు. ప్రమోషన్స్ లోనూ డిఫరెండ్ చూపిస్తారు. ఇప్పుడు ఈ సినిమాకు కూడా అదే ఫాలో అవుతున్నారు. అందరూ పాటలకు, ట్రైలర్ కు, ప్రీ రిలీజ్ కు ఈవెంట్ నిర్వహిస్తే.. జక్కన్న ఏకంగా ఇందులో టైటిల్, మహేష్ బాబు ఫస్ట్ లుక్ రివీల్ చేసేందుకే ఈవెంట్ ప్లాన్ చేశారు. ఇది ఈ నెల 15న హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీ లోనే గ్రాండ్ గా జరగనుంది. ఈ ఈవెంట్ కోసం భారీ సెటప్ ఏర్పాటు చేయిస్తున్నారు. ఇందులో గ్లింప్స్ కూడా వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పటికే పనులు ప్రారంభమైపోయాయి. వేదుకకు 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తైన భారీ ప్లాట్ ఫామ్ సిద్ధం చేస్తున్నారు. భారతీయ సినీ చరిత్రలో ఈ రేంజ్ లో ఈవెంట్ స్టేజ్ సెట్ చేయడం ఇదే తొలిసారి. ఈ ఘనత కూడా జక్కన్నకే దక్కనుంది. ఈ సెటప్ కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ అంతేకాకుండా ఈ ప్రోగ్రామ్ జియో హాట్స్టార్ ఓటీటీ ప్లాట్ ఫామ్ లో లైవ్ స్ట్రీమింగ్ కూడా కానుంది. ఇది కూడా ఒక రకమైన రికార్డే కానుంది. ఓ సినిమాకు సంబంధించి గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్ లైవ్ స్ట్రీమింగ్ అవ్వడం తొలిసారి. అయితే రాజమౌళి ఇప్పటికే అభిమానులకు హామీ ఇచ్చారు. ఈ నవంబర్ లో భారీ సర్ ప్రైజ్ ఉంటుందని చెప్పారు. ఆయన చెప్పారంటే, చేస్తారంతే అనే నమ్మకం ఫ్యాన్స్ లో కూడా ఉంది. నిన్న పృథ్వీరాజ్ సుకుమారన్ పుట్టినరోజు సందర్భంగా పోస్టర్ విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా? %ూAజవతీఅంవఎవత్% ఈ పోస్టర్ చూస్తేనే ఏదో గట్టిగా ప్లాన్ చేస్తున్నారని అనిపిస్తుంది. తెలుగులో ఇప్పటిదాకా ఎవరూ టచ్ చేయని జానర్ ను చూపించనున్నాడు. ఇక రానున్న వారంలో కూడా మరికొన్ని అప్డేట్లు ఇచ్చే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం మూవీటీమ్ క్లైమాక్స్ షూటింగ్ లో బిజీ బిజీగా ఉంది. హీరోయిన్ గా నటిస్తున్న ప్రియాంక చోప్రా కూడా హైదరాబాద్ వచ్చేసింది. కీలక పాత్రలపై సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. గ్లోబ్ ట్రాటర్ గా ఇది పాన్ వరల్డ్ రేంజ్ రానుంది.

# పెద్ది సాంగ్ రెస్పాన్స్ ఎలా ఉంది?

**రామ్ చరణ్, బుచ్చిబాబు, ఏ.ఆర్. రెహమాన్.. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న ‘పెద్ది’ పై అంచనాలు భారీగానే ఉన్నాయి.**



రామ్ చరణ్, బుచ్చిబాబు, ఏ.ఆర్. రెహమాన్.. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న ‘పెద్ది’ పై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ అంచనాల మధ్య, సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ “చికిరి చికిరి” విడుదలైంది. ఈ పాటకు ప్రేక్షకుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందన్న ఆసక్తి అందరిలోనూ కనిపించింది. 24 గంటలు గడిచేసరికి, ఈ పాటకు సంబంధించిన గణాంకాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. మొదటి 24 గంటల్లో ఈ పాట యూట్యూబ్‌లో ఆకట్టుకునే నంబర్లను నమోదు చేసింది. అన్ని భాషల్లో కలిపి ఈ పాట 29.19 మిలియన్ వ్యూస్‌ను సాధించినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇది సౌత్ ఇండియా సినిమా పాటల పరంగా ఒక బలమైన ఓపెనింగ్ అని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ వ్యూస్ ద్వారా ‘పెద్ది’ సినిమాకు ఉన్న హైప్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి వ్యూస్ మాత్రమే కాదు, లైక్స్ పరంగా కూడా ఈ పాట గట్టిగానే రిజిస్టర్ అయింది. మొదటి 24 గంటల్లోనే “చికిరి చికిరి” సాంగ్ 676.4 (6.7 లక్షలకు పైగా) లైక్స్‌ను దక్కించుకుంది. ఇది తెలుగు ఫిలిం ఇండస్ట్రీ చరిత్రలో టాప్ 4వ స్థానం కావడం గమనార్హం. ఈ రేంజ్ నంబర్లకు ప్రధాన కారణం రామ్ చరణ్ అని స్పష్టంగా తెలుస్తోంది. ఆయన కొత్త రగ్గడ్ లుక్, జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో వేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ స్టెప్స్ విజువల్‌గా పాటను మరో స్థాయికి తీసుకెళ్లాయి. చాలా కాలం తర్వాత చరణ్ నుంచి ఫ్యాన్స్ కోరుకునే డ్యాన్స్ మూమెంట్స్ దొరకడంతో, విజువల్స్‌కు భారీ రెస్పాన్స్ వస్తోంది. %ూఱశ్రీంశీ =ముఃం% – హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ అయితే, ఆడియో పరంగా ఇది మిక్స్ డ్ టాక్ ని అందుకుంటోంది. ఇది ఏ.ఆర్. రెహమాన్ మార్క్ సాంగ్ అని, విన్న వెంటనే కాకుండా, వినగా వినగా ఎక్కే (స్లో పాయిజన్) మెలోడీ అని కొందరు అభిప్రాయపడుతున్నారు. మోహిత్ చౌహాన్ సాఫ్ట్ వాయిస్‌ను ఇలాంటి పక్కా రూరల్ పాటకు వాడటం ఒక కొత్త ప్రయోగం. మొత్తంగా చూస్తే, “చికిరి చికిరి” ఆడియో ఒక ప్రయోగంలా ఉన్నప్పటికీ, రామ్ చరణ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్.. ఆ ప్రయోగాన్ని కూడా సక్సెస్ వైపు నడిపించాయి. ఆడియో విజువల్స్ కలిసి పాటను పెద్ద హిట్ చేశాయి. 2026లో రానున్న సినిమాకు ఈ ఫస్ట్ సింగిల్ ఒక సాలిడ్ బేస్‌మెంట్ వేసిందని చెప్పొచ్చు.

# డే 1 రికార్డ్.. అఖండ 2 కొట్టగలదా?

2025 బాక్సాఫీస్ ప్రయాణం దాదాపు ఎండింగ్ కి వచ్చేసింది. ఈ ఏడాది చాలా భారీ సినిమాలు, భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చాయి. కొన్ని హిట్టయ్యాయి, కొన్ని ఫ్లాప్ అయ్యాయి. కానీ, “ఓపెనింగ్ డే మానియా” అంటే ఏంటో చూపించింది మాత్రం రెండే రెండు సినిమాలు. ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర “డే 1” వంద కోట్ల క్లబ్‌లో చేరడం అనేది ఇప్పుడు కొత్త బెంచ్‌మార్క్‌గా మారింది. ఈ ఏడాది ఆ ఫీట్‌ను అందుకున్నవి రెండే సినిమాలు. ఈ లిస్ట్‌లో మొదటిది, కోలీవుడ్ నుంచి వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ ‘కూలీ’. లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో విడుదలకు ముందు ఉన్న హైప్, రజనీ స్టైల్ కలిసి.. ఆ సినిమాకు మొదటి రోజు 100 కోట్లకు పైగా ఓపెనింగ్ తెచ్చిపెట్టాయి. ఆ తర్వాత సినిమా ఫ్లాప్ అయినా, ఓపెనింగ్ మాత్రం రికార్డే. ఇక రెండోది, టాలీవుడ్ నుంచి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ‘ఓజీ’. పవన్ మానియాకు, సుజీత్ స్టైలిష్ టేకింగ్ తోడవ్వడంతో ‘ఓజీ’ కూడా ఫస్ట్ డే 100 కోట్ల క్లబ్‌లో ఈజీగా అడుగుపెట్టింది. ఏడాదిలోపే 5 విభిన్న పాత్రలు.. ఇప్పుడు, 2025 ముగింపులో అందరి కళ్లూ ఒకే ఒక్క సినిమాపై పడ్డాయి. డిసెంబర్ 5న రాబోతున్న ‘అఖండ 2’. ‘అఖండ’కు సీక్వెల్, బాలకృష్ణ బోయపాటి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు హై రేంజ్ లోనే ఉన్నాయి. ప్రశ్న ఇప్పుడు సినిమా హిట్టా ఫ్లాపా అని కాదు.. ‘అఖండ 2’ ఈ 100 కోట్ల ఓపెనింగ్ క్లబ్‌లో మూడో సినిమాగా నిలవగలదా? అనేది అసలు పాయింట్. ‘అఖండ 2’కు ఉన్న పాజిటివ్ వైబ్స్ మామూలుగా లేవు. ఇది ఒక నార్మల్ సీక్వెల్ కాదు. బాలయ్య ‘అఘోరా’ గెటప్‌కు ఉన్న క్రేజ్, బోయపాటి మార్క్ ‘పూనకాలు’ తెప్పించే ఎలివేషన్స్, దానికి తోడు థమన్ మ్యూజిక్.. ఈ కాంబోకు తిరుగులేదు. ఫస్ట్ సింగిల్ “అఖండ తాండవం” కోసం ఏకంగా శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ లాంటి ఇద్దరు లెజెండ్స్‌ను దించడం చూస్తే, థమన్ ఏ రేంజ్‌లో ప్లాన్ చేశాడో అర్థమవుతోంది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి అయితే, 100 కోట్ల ఓపెనింగ్ అనేది మాటలు కాదు. దానికి కేవలం తెలుగు రాష్ట్రాల్లో రికార్డులు బద్దలు కొడితే సరిపోదు. పాన్ఇండియా రేంజ్‌లో, ముఖ్యంగా హిందీ, తమిళ, కన్నడ మార్కెట్లలో కూడా ఒకేసారి భారీ ఓపెనింగ్ రావాలి. ‘అఖండ’ మొదటి భాగం తెలుగులో ఇండస్ట్రీ హిట్ రేంజ్ ఆడినా, దాని ఫస్ట్ డే వరల్డ్‌వైడ్ కలెక్షన్ 100 కోట్లు దాటలేదు. ఇప్పుడు సీక్వెల్, మొదటి భాగం కంటే 5 రెట్లు పెద్ద ఓపెనింగ్ తెస్తేనే ఈ ఫీట్ సాధ్యమవుతుంది. ‘కూలీ’కి రజనీన్ లోకేష్ కాంబో, ‘ఓజీ’కి పవన్ సుజీత్ క్రేజ్ వర్కవుట్ అయ్యాయి. మరి, బాలయ్య బోయపాటి అనే బ్రాండ్.. ఆ ఇద్దరు సూపర్ స్టార్ల ఓపెనింగ్ డే రికార్డును అందుకునేంత పవర్ చూపిస్తుందా? అనేది పూర్తిగా ట్రైలర్ క్రియేట్ చేయబోయే హైప్ మీదే ఆధారపడి ఉంది. ట్రైలర్ గనుక ‘అఖండ 1’కి మించి “జాతర” మోడ్‌లో ఉంటే, ఈ రికార్డును కొట్టడం అసాధ్యమేమీ కాకపోవచ్చు.



# సైక్ సిద్ధార్థ్ టీజర్ రిలీజ్..

ఈ మధ్యకాలంలో సెన్సార్ బోర్డు ఎన్ని కోతలు విధించినప్పటికీ కూడా అటు దర్శకనిర్మాతలు ఏదో ఒక బూతు సన్నివేశాలను సినిమాలో పెట్టడం.. బూతు పదాలను వాడడం సహజం అయిపోయింది. ఒకప్పుడు బూతు మాట్లాడడం అంటేనే మహా పాపంగా భావించే కాలం నుండి నేడు సినిమాలలో కూడా ఈ పదాలను ఉపయోగించే స్థాయికి చేరుకున్నారు అంటే.. ఈ పదాలను ప్రజలు ఎంత అవలీలగా ఉపయోగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ పదాలు వినడానికి కాస్త ఇబ్బందిగా ఉన్నా.. సినిమాలలో పదేపదే ఉపయోగిస్తూ.. చూసే ఒక వర్గం ఆడియన్స్ కి ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇకపోతే ఇలాంటి పదాలను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు చెప్పినా.. ఇవి సహజంగా వాడే పదాలే కదా అంటూ దర్శకనిర్మాతలు కూడా సమర్థించుకుంటున్నారు. అయితే ఇప్పుడు అలాంటి బూతు పదాలతోనే మనం ముందుకు రాబోతున్నారు నందు. ఏడాదిలోపే 5 విభిన్న పాత్రలు.. ప్రముఖ హీరో నందు తాజాగా నటించిన చిత్రం సైక్ సిద్ధార్థ్.. తాజాగా హీరో క్యారెక్టరైజేషన్ ను రివీల్ చేస్తూ టీజర్ విడుదల చేశారు. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి నందు హీరో మాత్రమే కాకుండా రచన కూడా అందించారు. ఆసియన్ సురేష్ సంస్థలు నిర్మాణ భాగస్వామ్యం కాగా.. క్యాస్టింగ్ లో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా తదితరులు నటిస్తున్నారు. స్మరణ్ సాయి సంగీతం అందిస్తున్నారు. సినిమా విషయానికి వస్తే.. తాజాగా విడుదల చేసిన టీజర్ లో హైదరాబాదులో ఉండే ఒక యువకుడి పాత్రలో నందు నటిస్తున్నట్లు చూపించారు. నగర వాతావరణం మనుషుల ప్రవర్తన చూసి విసిగిపోయిన సైకో తరహాలో మాటకు ముందు.. వెనుక బూతులు లేనిదే సంభాషణ చేయలేడు. స్నేహితుడైనా.. ప్రియురాలైనా.. ఈయన మాటలకు బెదిరిపోవాల్సిందే. యూత్ ని టార్గెట్ చేయడమే ఈ కథ ప్రధాన ఉద్దేశం గా అనిపిస్తుంది. ఇకపోతే ఆర్టిస్ట్ గా నందు మంచి పెర్ఫార్మర్ అయినప్పటికీ కనీసం ఫ్యామిలీతో కూర్చుని టీజర్ కూడా చూడలేనంత బూతులు ఇందులో పుష్కలంగా కనిపిస్తున్నాయి. మరి దీనిపై ఇటు ఆడియన్స్ లో అటు అభిమానులలో ఎలాంటి స్పందన లభిస్తుందో చూడాలి. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి ఇక నందు విషయానికి వస్తే.. తెలుగు, తమిళ్ భాషా చిత్రాలలో నటుడిగా నటించడమే కాకుండా.. డబ్బింగ్ ఆర్టిస్టుగా కూడా తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్నారు. నందు 2006లో వచ్చిన ఫోటో సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ తర్వాత ప్రేమించే రోజుల్లో, 100% లవ్, ఆటోనగర్ సూర్య, పాఠశాల, రభస, ఐస్ క్రీమ్ 2, పెసరట్టు, సవారి, సెహరి, బొమ్మ బ్లాక్ బస్టర్, ప్రసన్న వదనం వంటి చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గానే కాకుండా హీరోగా కూడా తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్నారు నందు. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ ఎప్పుడు విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించిన నందు మరో కొత్త సినిమాతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. మరి ఈ సినిమాతో నందు ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలి. ఇకపోతే సింగర్ గీతామాధురిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.






# రేసు గుర్రం’ నటుడికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు

రేసు గుర్రం చిత్రంలో తనదైన అద్భుత నటనతో అలరించిన బాలీవుడ్ నటుడు రవికిషన్ రాజకీయాల్లోను చురుగ్గా ఉన్న సంగతి తెలిసిందే. భాజపా ఎంపీగా ఆయన ప్రజా జీవితంలో సేవాకార్యక్రమాలతో మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే ఆయనకు పంజాబీ దాన్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో బెదిరింపు కాల్ రావడం సంచలనమైంది. రవికిషన్ ప్రస్తుతం బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భాజపా తరపున స్టార్ క్యాంపెయినర్ గా ఉన్నారు. %ూఱశ్రీంశీ =ముఃం% – ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి మేం అతడిని చూసుకుంటాం! అంటూ హత్యా బెదిరింపును ఎదుర్కొన్నాడు. కాల్ చేసిన వ్యక్తులు తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కి చెందిన వాళ్లమని చెప్పుకున్నట్టు తెలిసింది. రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ విహార్ విస్తార్ కాలనీ ప్రాంతంలో నివసిస్తున్న ఎంపీ జ్యోతిష్కుడు ప్రవీణ్ శాస్త్రి మొబైల్ ఫోన్‌కు ఈ బెదిరింపు సందేశం వచ్చింది. నాలుగు రోజుల క్రితం తనకు 7904161800 నంబర్ నుంచి ఫోన్ కాల్ లో వచ్చిన బెదిరింపు వివరాలను ప్రవీణ్ శాస్త్రి వివరించారు. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ ఈసారి మోడీ – యోగి ఇద్దరూ వెళ్లిపోతారు! అని బెదిరిస్తూ, ఎంపీ రవి కిషన్‌ను జాగ్రత్తగా చూసుకుంటా నని సదరు గ్యాంగ్ స్టర్ బెదిరించాడు. బెదిరింపు తర్వాత ప్రవీణ్ శాస్త్రి రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేశారు. తాజా బెదిరింపును అనుసరించి రవికిషన్ తీవ్రమైన ప్రమాదంలో ఉన్నాడని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అతడికి ఉన్న ప్రమాదం దృష్ట్యా పోలీసులు భద్రత పెంచాలని కోరుతున్నారు. జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా? %ూAజవతీఅంవఎవత్% ఎంపీ రవి కిషన్ ప్రస్తుతం ప్రజా జీవితంలో చాలా చురుగ్గా ఉన్నారని , బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ శాస్త్రి ప్రభుత్వానికి భద్రతను పెంచాలని లేఖ రాశారు. ఎంపీ రవికిషన్ అధికార పార్టీ భాజపా తరపున ప్రచార కార్యక్రమాలలో చాలా చురుగ్గా ఉన్నారు. అతడికి బెదిరింపులు రావడంతో భాజపా నేతల్లో ఆందోళన నెలకొంది. లారెన్స్ బిష్ణోయ్ ముఠా నుండి వచ్చిన కాల్ ను అనుసరించి పూర్తి సమాచారం తెలుసుకునేందుకు, బెదిరింపు స్థాయిని అంచనా వేయడానికి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆరేళ్ల తర్వాత మళ్లీ కలవబోతున్న స్టార్స్.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఇంతకుముందు సల్మాన్ ఖాన్ స్నేహితుడు, ప్రముఖ ఎమ్మెల్యే బాబా సిద్ధిఖీని దారుణంగా కాల్చి చంపిన సంగతి తెలిసిందే. సల్మాన్‌ని అతడి కుటుంబాన్ని చంపేస్తామని పదే పదే హెచ్చరికలు పంపుతున్నాడు. ఇప్పుడు మరో నటుడు రవికిషన్ కి గ్యాంగ్ స్టర్ నుంచి బెదిరింపులు రావడంతో సెలబ్రిటీ ప్రపంచం ఆందోళనలో ఉంది. పోలీసులు ప్రస్తుతం రవికిషన్ బెదిరింపుల మ్యాటర్ ని సీరియస్ గా తీసుకున్నారని సమాచారం.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com